




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 23 | సంచిక : 244 | ది. 4-12-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# ఆస్తులు లాక్కోవడం వైఎస్సార్సీపీ హయాంలో ట్రెండ్‌గా మారింది - సీఎం చంద్రబాబు

## కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం వివిధ అంశాలపై మంత్రులతో చర్చ





**అమరావతి,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** జలజీవన్ మిషన్ సక్రమ వినియోగంలో జాప్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం, భూ దురాక్రమణ మాఫియా ప్రభుత్వానికి సవాల్ విసురుతోందన్న సీఎం, అన్నింటినీ అరికాడతామని హెచ్చరించారు. కాకినాడ పోర్టు, సెజ్ ఆక్రమణపై సీఐడీ విచారణ జరిపిద్దామని మంత్రులతో అన్నారు. 5 ఏళ్ల అమరావతి విధ్వంసం వల్ల 33.9 శాతం ప్రభుత్వంపై ఆదనవు భారం పడిందని ఆయన మండిపడ్డారు. మంత్రివర్గ సమావేశం అనంతరం వివిధ అంశాలపై సీఎం, మంత్రులు కీలకంగా చర్చించారు. ప్రాజెక్టును రాష్ట్రం సద్వినియోగం చేసుకోవట్లేదు: జల్ జీవన్ మిషన్ డీపీఆర్?ల స్థాయి దాటి ఎందుకు ముందుకెళ్లట్లేదని అధికారుల్ని సీఎం నిలదీశారు. ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించే ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవట్లేదని దిల్లీలోనూ టాక్ ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. బ్యూరోక్రసీ ఆలస్యం వల్లే మంచి పథకం సద్వినియోగం కావట్లేదని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ మోడ్?లో పనిచేస్తే జలజీవన్ పథకం అద్భుత ఫలితాలిస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. జేజేఎం ప్రతి ఒక్కరికి చేరే అతి పెద్ద ప్రాజెక్టని ఆయన చెప్పారు. పథకాలు సక్రమ వినియోగంపై అధికారులు దృష్టి పెట్టాలని సీఎం తేల్చిచెప్పారు.

**ఎవరెవరు ఏం చేశారో సమగ్ర నివేదిక ఇవ్వాలి:** పులివెందుల, ఉద్దానం, డోన్?లో తాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయించారు. మంత్రుల విజిబిలిటీ పెరగాలని చంద్రబాబు దిశానిర్దేశం చే శారు. డిసెంబర్12న ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తవుతున్నందున ఎవరేం చేశారో సమగ్ర నివేదిక ఇస్తే స్ట్రీమ్ లైన్ చేస్తానని స్పష్టం చేశారు. లిక్కర్, ఇసుక మాఫియాలను అరికట్టామని, మిగిలిన చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రేషన్ మాఫియాను అరికడుతున్నామన్న సీఎం, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ద్వారా రెవెన్యూ సమస్యలూ పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 15వ తేదీన పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం జరపాలని నిర్ణయించారు. ఐటీ, టెక్స్‌టైల్, మారీటైమ్ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పర్యాటక, స్పోర్ట్స్ పాలసీల్లో పలు సవరణలకు మంత్రివర్గం ఆమోదించింది.

**ఆస్తులు లాక్కోవడం వైఎస్సార్సీపీ హయాంలో ట్రెండ్ :** కాకినాడ పోర్ట్, కాకినాడ సెజ్?లను బలవంతంగా లాక్కునారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆస్తులను లాగసుకోవడం వైఎస్సార్సీపీ హయాంలో కొత్త ట్రెండ్ అయ్యిందని, ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వ్యవస్థలను బాగా డ్యామేజ్ చేశారని విమర్శించారు. తప్పులు చేసిన జగన్ ప్రభుత్వంపై అరుస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

**దక్షిణాదిన లేని అవకాశాలను సద్వినియోగం చేయాలి :** అమరావతి పనులు వేగవంతం చేసుకుంటూ ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్రానికి ఉన్న సుదూర తీరప్రాంతాన్ని పరిశ్రమల ఏర్పాటుకు వినియోగించాలని నిర్ణయించారు. షిప్ బిల్డింగ్, షిప్ బ్రేకింగ్, షిప్ రిపైర్ వంటివి మనవద్ద లేవన్న చంద్రబాబు, దక్షిణ భారతదేశంలో లేని ఈ అవకాశాలు మనం సద్వినియోగం చేసుకుంటే అపార అవకాశాలు ఉంటాయని అభిప్రాయపడ్డారు. జల రవాణాను సద్వినియోగం చేసుకోవటం ద్వారా ఖర్చు కూడా తగ్గుతుందని గుర్తు చేశారు.

# కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల వల్లే తాగునీటి సమస్య లేదు!

- కాంగ్రెస్ ముందు చూపు వల్లే ఇది సాధ్యమైంది
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- జలమండలికి చెందిన పలు ప్రాజెక్టులు వర్చువల్గా ప్రారంభం





**హైదరాబాద్,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జలమండలికి సంబంధించిన పలు ప్రాజెక్టులను సీఎం వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు 3 దశలు, గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల నగర ప్రజల దాహార్తి తీరిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ముందు చూపుతో చేపట్టిన ప్రాజెక్టుల వల్లే సమస్య లేదని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కాలుష్య రహితంగా మార్చేందుకు మూసీ ప్రక్షాళన, మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ప్రపంచంతో పోటీ పడుతున్న హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ లాంటి మౌలిక వసతుల్ని మెరుగు పర్చి, విశ్వనగరంగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. నగరాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయించిందని వివరించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి, హైదరాబాద్ నగర ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.7 వేల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులు చేపడుతోందని వివరించారు. హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు దూర ప్రాంతాల నుంచి రోజూ 600 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు రిజర్వాయర్లు సైతం నిర్మిస్తున్నట్లు చెప్పారు. మురుగు నీటి శుద్ధి కోసం ఎస్టీపీలను నిర్మిస్తున్నామని వెల్లడించారు.

# అమరావతి పనులకు మళ్లీ టెండర్లు... ఏపీ సర్కారు కీలక నిర్ణయం



**అమరావతి, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి పనులకు మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామని చెప్పారు. కమిటీ నివేదిక మేరకు టెండర్లు రద్దు చేసి, మళ్లీ పిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. రూ.11,471 కోట్లతో అమరావతిలో పనులు చేపట్టాలని నిర్ణయించినట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతిలో నిర్మించిన ఆస్తులకు గత ప్రభుత్వ హయాంలో రూ.286 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అన్నారు. రహదారుల ధ్వంసం కారణంగా మరో రూ.150 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలవడం ద్వారా రూ.452 కోట్ల మేర అదనపు జీఎస్టీ భారం పడుతుందని వివరించారు. 014-19 మధ్య మిగిలిన పనుల విలువ రూ.7,391 కోట్లు అని మంత్రి నారాయణ వెల్లడించారు. టెండర్ల ద్వారా పనుల విలువ రూ.2,507 కోట్ల మేర పెరిగిందని... గత ప్రభుత్వం పనులు చేసి ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంపై ఈ భారం తగ్గేదని అన్నారు. ఇక, ట్రంక్ రోడ్ల నిర్మాణానికి రూ.461 కోట్ల మేర ధర పెరిగిందని, అమరావతిలో 320 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారులు, 1200 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. అసెంబ్లీ భవనం, హైకోర్టు భవనం, 5 పరిపాలనా భవనాలు, 3,600 అపార్ట్ మెంట్లు పూర్తికావాల్సి ఉందని మంత్రి నారాయణ వివరించారు. రాజధానికి సంబంధించి సాంకేతిక, న్యాయపరమైన అంశాలన్నీ పూర్తయ్యాయని, నెలాఖరులో అన్ని టెండర్లు పిలిచి వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో పనులన్నీ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

# హామీలు అమలు చేయకుండా దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్ - ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులను మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం ప్రతినిధులు,బంజారా హిల్స్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నేత చిర్ర రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత ను కలిశారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 500 రూపాయలు ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను 4,000 రూపాయలకి తెలంగాణ మొదటి సీఎం కెసీఆర్ పెంచారని ఎమ్మెల్సీ కవిత గుర్తుకు చేశారు..దివ్యాంగులకు దేశంలోనే అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గుర్తుకు చేసారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు అందించడం, దివ్యాంగుల సంక్షేమ బడ్జెట్ ను నాలుగు రెట్లు పెంచడం లాంటి అనేక గొప్ప కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు..అయితే దివ్యాంగులకు 6,000 రూపాయల పెన్షన్ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్,ఏడాది దాటినా అమలు చేయకుండ మోసం చేసిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం RWPD 2016 చట్టాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని, దివ్యాంగులకు రిజర్వేషన్లను కూడా సరైన రీతిలో అమలు చేయడం లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. దివ్యాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, సబ్సిడీ రుణాలు, పెన్షన్ల పెంపు వంటి అంశాలపై అసెంబ్లీలో చర్చించాలని, తెలంగాణ దివ్యాంగుల సమైఖ్య సంఘం ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రం అందజేసారు.

# ప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారం

- ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రాధాన్యతాక్రమంలో పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. తిరువూరు ఒకటో వార్డులో మంగళవారం మన ఊరు-తిరువూరు కార్యక్రమం నిర్వహించారు. వార్డులో వరుస క్రమంలో ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం పరితపించే ఎమ్మెల్యే వచ్చాడని స్థానిక ప్రజలు సంబరాలు చేసుకున్నారు. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న తమ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా విన్న ఆయన సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని ఆయన సూచించారు. సామాజిక పెన్షన్లు అందరికీ అందుతున్నాయా? లేదా అని అడిగారు. అర్హులందరికీ త్వరలో ప్రభుత్వ పథకాలు అందజేస్తామని శ్రీనివాసరావు పేర్కొన్నారు. తిరువూరు నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు నాళ్ళ సురేంద్ర, షేక్ అబ్దుల్ హుస్సేన్, పార్టీ నాయకులు ఆకుల దుర్గాప్రసాద్, సింధు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా - త్వరలో కొత్త నోటిఫికేషన్

**అమరావతి,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గురువారం జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు కలెక్టర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం పంపింది. ఇటీవల వచ్చిన తుపాను, భారీ వర్షాల కారణంగా సాగునీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి నోటిఫికేషన్ తేదీని త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. ప్రస్తుత షెడ్యూలు ప్రకారం ఎన్నికలు ఈనెల 8న జరగాల్సి ఉంది. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఈ నెల 11న, ప్రాజెక్టు కమిటీలకు ఈ నెల 14న ఎన్నికలు జరగాల్సి ఉంది.

**తప్పులతడకగా ఓటర్ల జాబితా :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి సంఘం ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తప్పులతడకగా విడుదలైంది. దీనిని పరిశీలించుకున్న రైతులు ఒక్క ఓటు ఉండాల్సి ఉండగా ఎన్ని సర్వే నంబర్లు ఉంటే అన్ని ఓట్లు ఉండడంతో అయోమయంలో పడ్డారు. ఎన్నో ఏళ్లుగా జరగని నీటి సంఘాల ఎన్నికలను ఈ సారి ప్రభుత్వం ఈ నెల 8వ తేదీన నిర్వహించాలని ప్రణాళికలను సిద్ధం చేసింది.

# పింఛన్లపై ప్రజల్లో పూర్తి సంతృప్తి..





(సి .రాజారెడ్డి)

**కడప, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ఆరు నెలల క్రితం బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి జీవ వచ్చిన టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ఆర్థిక పరిస్థితుల కారణంగా కొన్నింటిని వాయిదా వేసినా..కొన్ని పథకాల అమలులో మంచి మార్కులే కొట్టేస్తుంది. అలాంటి పథకాల్లో ఫింఛన్ల పెంపు ఒకటి. తాము అధికారంలోకి వస్తే..ఫింఛన్లను పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని అక్షరాలా అమలు చేస్తున్నారు. వృద్ధులకు ఒకేసారి వెయ్యిరూపాయాలు పెంచి వారి మనస్సులను చూరగొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వ హయాంలో వృద్ధాప్య ఫింఛన్లు రెండు వేల నుంచి మూడు వేలు చేరడానికి దాదాపు ఐదు సంవత్సరాలు పట్టింది. అంతకు ముందు టిడిపి ప్రభుత్వ హయాంలో రెండు వేలు వృద్ధాప్య ఫింఛన్ ఉండేది. అప్పట్లో జగన్ తాను అధికారంలోకి వస్తే..రూ.2వేలు మూడు వేలు చేస్తానని హామీ ఇచ్చారు. అయితే..ఒకేసారి మూడు వేలు చేయకుండా ప్రతి ఏడాది రూ.250/-ల వరకూ పెంచుకుంటూ వెళ్లారు. దీనిపై ఫించన్ లబ్దిదారుల్లో అసంతృప్తి నెలకొంది. ఇచ్చిన హామిని ఐదేళ్ల పాటు అమలు చేయలేదని, ఇదోరకమైన మోసమని వాళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఆగ్రహాన్ని మొన్నటి ఎన్నికల్లో వారు చూపించారు.

**నూరు మార్గాలు సంపాదించింది:-** ఫింఛన్‌దార్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చంద్రబాబు ఫించన్లు పెంచి ప్రతి నెల 1వ తేదీనే ఫింఛన్లు అందచేస్తున్నారు. ఒక్కోసారి ఆదివారం మొదటితేదీ వస్తే..ముందు రోజే పంపిణీ చేసి ఫించన్‌దార్ల మొహాల్లో చిరునవ్వులను చిందిస్తున్నారు. ఇదొక్కటే కాదు..గతంలో ఒక నెలలో ఎవరైనా ఫించన్ తీసుకోకపోతే..ఇక అంతే సంగతి. తరువాత ఆ ఫించన్ ఇచ్చేవారు కాదు. కానీ..ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాత్రం రెండు మూడు నెలలు తీసుకోకపోయినా ఆ మొత్తాన్ని తరువాత నెలలో భద్రంగా ఇస్తున్నారు. దీంతో..ఫింఛన్ దారుల్లో ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం అవుతోంది. వృద్దులు, వికలాంగులు, దీర్ఘకాలికవ్యాధులు కలిగిన వారు ప్రతినెలా ప్రభుత్వం తమకు జీతం వలే..అందచేస్తోన్న సొమ్ములతో ముగ్ధులవుతున్నారు. చంద్రబాబును కొందరు మహిళలు తమ కొడుకంటూ చెబుతున్నారు. ఇదేదో..ఆయన ముందు పొగడడం కాదు..ఎవరూ అడగకుండానే..తమకు ప్రతినెలా..రూ.4వేలు వస్తున్నాయంటూ మురిసిపోయి..చెప్పుకుంటున్నారు. ఇటీవల పాత్రికేయ ప్రతినిధులు కడప జిల్లాలో ని ఒక మారుమూల గ్రామంలో వారు పర్యటించినప్పుడు కొంతమంది వయో వృద్దులను ప్రశ్నించగా.. చంద్రబాబు ఇస్తోన్న ఫింఛన్‌తో జీవితాన్ని హాయిగా వెళ్లదీస్తున్నానని, తనకు ఎవరూ లేరని, అయినా..సంతోషంగా బతుకుతున్నానని, జీవితంపై ఆశలు చిగురిస్తున్నాయని ఎంతో సంతోషంగా ఆ వృద్దులు చెప్పారు. వాళ్ళే కాదు..చాలా మందిలో ఇదేరకమైన సంతృప్తి వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా ఎవరూ లేని వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వం అందిస్తోన్న ఈ సహాయం వారిని మానసికంగా, ఆర్థికంగా నిలబెటుతోంది. మొత్తం మీద ఐదారు నెలల చంద్రబాబు ప్రభుత్వం కొన్ని విషయాల్లో ఫెయిల్ అయినా..ఫించన్ల విషయంలో మాత్రం నూటికి నూరు మార్కులు కొట్టేసింది.

# దివ్యాంగ విద్యార్థులను ఒంటరిగా ఇళ్ళలో కూర్చోబెట్టడం సరికాదు

- సివిల్ జడ్జి శ్రీ భాస్కరరావు



**కృత్తివెన్ను,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించు కుని మంగళవారం నాడు బంటుమిల్లి హైస్కూల్లోని భవిత కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం భాస్కరరావు పాల్గొన్నారు. కార్యక్రమ ంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు రాగలిగిన దివ్యాంగ విద్యార్థులను పాఠశాలకు పంపకుండా ఇళ్లల్లో కూర్చోబెట్టడం సరికాదు అని వారిని భవిత కేంద్రాలకు పంపడం ద్వారా సాధారణ విద్యార్థులతో పాటు మమేకమై విద్యను అభ్యసించడం ద్వారా వారి భౌతిక మానసిక వికాసం అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రసంగించారు. దివ్యాంగ విద్యార్థులు సాధారణ విద్యార్థులతో కలవడం ద్వారా వారిలో ఒకరికి ఒకరికి స్నేహభావం ఏర్పడుతుందని, ఈ క్రమంలో దివ్యంగా విద్యార్థులను నిర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కోరారు. బంటుమిల్లి మండల విద్యాశాఖ అధికారిణి బి త్రిపుర సుందరీ దేవి మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ఎన్నో పథకాలను అలవెన్స్ సదుపాయాలను కల్పిస్తుందని అర్హులకు ఉచితంగా ఉపకరణాలను కూడా అందిస్తుందని వాటి లబ్ధి పొందాలంటే విద్యార్థులకు ఖచ్చితంగా పాఠశాలలోచేరి పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి 2 ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ప్రజ్ఞ ఎక్కువగా ఉంటుందని అటువంటివారు తమకు ఆసక్తిగల రంగంలో నైపుణ్యం సంపాదించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు బి నాగ శివాజీ మాట్లాడుతూ ప్రస్తుతం దివ్యాంగులకు 2016 దివ్యాంగుల చట్టాన్ని అనుసరించి దివ్యాంగులకు మరిన్ని రక్షణ చట్టాలు రూపొందించబడ్డాయని, దివ్యాంగ చట్టాల గురించి వివరించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులతో కేకును కట్ చేయించి వారికి పంచిపెట్టారు. తదుపరి పండ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ప్రభుత్వ హైస్కూల్ సిబ్బంది, ఐ ఈ ఆర్ పి కే నవీన్, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి యు కే టీ లో నూతన ఎస్‌సి & ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నిక

● ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం మరియు ప్రయోజనాలను పెంపొందించడానికి ● సమానత్వం, సమగ్రత మరియు ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి



**నూజివీడు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్ జి యు కే టీ) లోని ఎస్‌సి&ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం మరియు ప్రయోజనాలను ప్రోత్సహించడానికి నూతనంగా (ఆర్ జి యు కే టీ) ఎస్‌సి&ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మంగళవారం నాడు తెలిపారు.. ఈ అసోసియేషన్ ను 320 అఫ్ 2024 గా ఆంధ్రప్రదేశ్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్, 2001 కింద రిజిస్టర్ చేయబడినట్లు తెలిపారు. ఈ అసోసియేషన్ ద్వారా ఉద్యోగులందరు కలిసికట్టుగా మరియు పరస్పర సహకారం అందించుకొనే విదంగా వాతావరణాన్ని పెంపొందిచే లక్ష్యం తో పనిచేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా SC & ST ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించడానికి, వారి సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి మరియు అందరికీ సమాన అవకాశాలు కల్పించే విదంగా అసోసియేషన్ ద్వారా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా, కార్యవర్గ సభ్యులు ఆర్ జి యు కే టీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ ను కలిసి అసోసియేషన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసోసియేషన్ కు అన్ని విధాలుగా సహకరిస్తాము అని తెలిపారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ...ఈ అసోసియేషన్ యూనివర్సిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం మరియు ప్రయోజనాలను పెంపొందించేందుకు అవిశ్రాంతంగా కృషి చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. సమానత్వం, సమగ్రత మరియు ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయ అధికారులతో కలిసి అసోసియేషన్ పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కే. శివలాల్, ఉపాధ్యక్షుడు డాక్టర్ పి సూర్య చంద్రరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. జ్యోతిలాల్ నాయక్, కోశాధికారి డాక్టర్ డి. నాగార్జున దేవి, సభ్యులు పి శ్యామ్, ఎస్.చిరంజీవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నౌకలోనివి పిడిఎస్ బియ్యమే

● తనిఖీలకు ఐదు కమిటీలు ఏర్పాటు ● నౌక పోర్టు ఆధీనంలోనే ఉన్నది ● కలెక్టరు షాన్ మోహన్




**కాకినాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** కాకినాడ పోర్టులోని సముద్రంలో ఉన్న స్టెల్లా ఎల్ నౌకలో ఎగుమతి అవుతున్న బియ్యం పిడిఎస్ నకు చెందినవని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి నిర్ధారించారు. గత నెల 27వ తేదీన కాకినాడ యాంకరేజి పోర్టులో తనిఖీ చేసిన స్టెల్లా ఎల్ నౌకలో పిడిఎస్ బియ్యం గుర్తించిన నేపద్యంలో నౌకలో ఎగుమతి చేసిన మొత్తం బియ్యాన్ని సమగ్రంగా తనిఖీ చేసేందుకు ఐదు ప్రభుత్వ శాఖల అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేసామని జిల్లా కలక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరు సగిలి షాన్ మోహన్ కలెక్టరేట్లోని తన ఛాంబరులో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపు,రీసైక్లింగ్ నిరోధానికి చేపట్టిన కార్యాచరణలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గత నెల 27న తాను కాకినాడ ఆర్డిఓతో కలిసి కాకినాడ యాంకరేజి పోర్టులో స్టెల్లా ఎల్ నౌకలో జరిపిన తనిఖీలో పిడిఎస్ బియ్యాన్ని గుర్తించామన్నారు. ఈ బియ్యం గతంలో సీజ్ చేసి బ్యాంకు గ్యారంటీపై రిలీజ్ చేసిన బియ్యమా లేక పిడిఎస్ నుండి తరలించిన బియ్యమా నిర్ధారణకు వెరిఫికేషన్ చేపట్టామని తెలిపారు. ఈ వెరిఫికేషన్ నిమిత్తం రెవెన్యూ, పోలీసు కస్టమ్స్, పౌరసరఫరాలు, మపోర్టు అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ కమిటీ ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీ స్టెల్లా ఎల్ నౌకలో ఉన్న మొత్తం బియ్యాన్ని తనిఖీ చేసి, నమూనాలు,సంబంధిత డాక్యుమెంట్లను తీసుకుని విశ్లేషించి నివేదిక సమర్పిస్తుందని తెలిపారు.నౌక లోనికి బియ్యం ఏ ఎగుమతిదారు నుండి నౌక లోకి వెళ్లింది, అతనికి ఏ మిల్లులు బియ్యం సప్లయి చేసాయి ఎగుమతిదారుడు, మిల్లులకు సంబంధించిన బిల్లులు,ఎగుమతిదారు నిల్వలు ఉంచిన గొడౌన్ నుంచి షిప్పు వరకూ జరిపిన రవాణాకు సంబంధించిన ట్రక్కు షీట్లు తనిఖీ కూలంకుషంగా చేస్తుందన్నారు.ఈ తనిఖీ ద్వారా షిప్పులో ఉన్నది పిడిఎస్ బియ్యామా, పిడిఎస్ బియ్యమైతే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినదా అనే అంశాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు.ఒక వేళ బ్యాంకు గ్యారంటీ ఇచ్చిన బియ్యం అయితే ఎగుమతి చేయవచ్చా అనే అంశంపై న్యాయ సలహాలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం స్టెల్లా ఎల్ నౌక పోర్టు ఆధీనంలో ఉందని,కమిటీ నివేదిక ఆధారంగా ఈ అంశంలో తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టరు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా ఇందులో భాగంగా రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయిస్, పోర్టు, కస్టమ్ అధికారులకు బియ్యాన్ని ఏలా తనిఖీ చేయాలి, శాంపిల్ ఎలా తీయాలి, దానిని ఎలా పరీక్షించాలి,అక్రమాలు గుర్తిస్తే ఏవిధంగా కేసు నమోదు చేయాలనే అంశాలపై ప్రత్యేక అవగాహన,శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక టీములు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రేపటి నుండి బియ్యం అక్రమ తరలింపు గురించి సమాచారం అందినపుడు ఈ టీములు తక్షణం స్పందించి తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. రేషన్ బియ్యం అక్రమాలను అరికట్టేందుకు చెక్ పోస్టు లను మరింత బలోపేతం చేస్తున్నామని, 24 గంటలు తనిఖీలు నిర్వహించేలా మూడు షిఫ్టుల్లో శిక్షణ కల్పించిన టీములను నియమిస్తున్నామని తెలియజేశారు.పోర్టుకు వచ్చే ప్రతి వాహనాన్ని ఈ టీములు తనిఖీ చేసి, పిడిఎస్ రైస్ తరలిస్తున్నట్లు గుర్తిస్తే వాహనాలను, లోడ్ను సీజ్ చేసి,వాహనం ఏ గొడౌన్ నుండి వచ్చిందో గుర్తించి,ఆ గొడౌన్లో ఇంకా అటువంటి బియ్యం ఉంటే దానికి కూడా సీజ్ చేస్తాయన్నారు. శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకూ బయటి జిల్లాల నుండి కాకినాడ పోర్టుకు వచ్చే బియ్యాన్ని ఆయా జిల్లాల్లోనే తనిఖీ చేసేందుకు ప్రమాణిక విధివిధానాలను రాష్ట్ర స్థాయిలో రూపొందించి అమలు చేయనున్నారని తెలిపారు. బియ్యం అక్రమ రవాణా,తనిఖీల నిర్వహణకు సంబందించి తమ దృష్టికి వచ్చిన సమాచారాన్ని తెలియజేయాలని అందరి సహకారంతో రేషన్ బియ్యం అక్రమాల జాడ్యాన్ని సమర్థవంతంగా అరికడతామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు.

# చుక్కల భూములకు పరిష్కారం కలిగించండి

● మంత్రి లోకేష్ కు విన్నవించిన బూరగడ్డ కిషన్ తేజ్



**పెడన,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** చుక్కల భూముల నుంచి భూయజమానులకు విముక్తి కలిగించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాసు కుమారుడు బూరగడ్డ కిషన్ తేజ్ మంత్రి లోకేష్ కు సూచించారు. ఈ విషయంలో భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి మంగళవారం తీసుకెళ్లారు.రాష్ట్ర రాజధాని అమరావతి లో అయన నివాసం లో కలిసి ఈ విషయమై చర్చించారు.ఈ భూములను 2015 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చట్టం నుంచి తొలగించారని లోకేష్ వివరించారు. ఈ భూములను 22 ఎ కింద నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల యజమానులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని వివరించారు. ఫలితంగా రెవెన్యూ కార్యాలయాల్లోఅర్జీలు గుట్టలు గుట్టలుగా పేరుకొని పోయాయాని అన్నారు. పలుకుబడి కలిగిన వారు ఈ భూములను 22 ఏ నుంచి తొలగింప చేసి అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకుని అధిక ధరలకు అమ్ముకుంటున్నారని చెప్పారు. సమస్య పరిష్కారం కోసం బాధితులు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగినా తిరిగిన ఫలితం ఉండటం లేదన్నారు.ఈ సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కల్పించాలని సూచించారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు అని కిషన్ తేజ్ పాత్రికేయులకు చెప్పారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

# దివ్యాంగుల పట్ల ఆదరణ అవసరం



**పెడన,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని పెడన లోని స్థానిక బంగ్లా స్కులు వద్ద ఉన్న ప్రత్యేక అవసరాలు గల విధ్యార్థుల విద్యా వనరుల కేంద్రం (భవిత సెంటర్) లో నిర్వహించిన కార్యక్రమంలో సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా ఏ.పీ.వో కళ్లేపల్లి ఏడుకొండలు పాల్గొని మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎవరైతే ఉన్నారో వారికి ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా అనేక సౌకర్యాలను కల్పిస్తుంది అని అన్నారు.తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే వారి పట్ల ప్రేమ వాత్సల్యం చూపుతూ వారికి కొంచెం చేయూతనిస్తే వారు సాధారణ వ్యక్తుల కంటే ఏమాత్రం తీసిపోరని అన్నారు. అలాగే వారిని కంటికి రెప్పలా చూసుకుంటున్నందుకు తల్లిదండ్రులందరికి శతకోటి నమస్కారాలు అని తెలిపారు. ఎమ్ ఇ ఓ 2 హరనాథ్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపు జరుగుతుంది అని తల్లిదండ్రులు తప్పనిసరిగా విద్యార్థులను తీసుకురావాలని అన్నారు.పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి భాగ్యలక్ష్మి, పేరెంట్ కమిటీ వైస్ చైర్మన్ ఎమ్ డి బాబు ఐ ఇ ఆర్ పి ఎన్ రమ్య పాల్గొన్నారు. యు డైస్ లో నమోదు తప్పనిసరి అని ఏ పి ఓ కె.ఏడుకొండలు అన్నారు.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను యు డైస్ లో నమోదు చేయాలని ఏ పి ఓ కె.ఏడుకొండలు అన్నారు. ప్రభుత్వం వారు కల్పించే అలవెన్సులు, ఉపకరణాలు వంటివి లబ్ధి పొందాలంటే ఖచ్చితంగా యు డైస్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. అప్పుడే వారికి పూర్తి స్థాయిలో లబ్ది చేకూరుతుంది అన్నారు. ముఖ్యంగా యుడేస్ ప్లస్ లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఎవరైతే ఉన్నారో ఆ విద్యార్థికి సంబంధించిన వివరాలను ఓపెన్ చేసి ఆ విద్యార్థికి డిజబిలిటీ ఎస్ ఉందా లేదా చెక్ చేసి లేనిచో ఎస్ అని అప్డేట్ చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు కోరడమైనది అలా చేయడంవల్ల వారికి రావాల్సినటువంటి ప్రభుత్వ పథకాలకు వారు అర్హులవుతారు కనుక ప్రతి ప్రధానోపాధ్యాయులు దీని మీద దృష్టి పెట్టవలసిందిగా ప్రధానోపాధ్యాయులను కోరారు.

# ఫైబర్ నెట్ ను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలి

● చైర్మన్ జీవి రెడ్డికి ముఖ్యమంత్రి సూచన



**అమరావతి,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఫైబర్ నెట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి జీవి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు ను వెలగపూడి సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాష్ట్రంలో ఫైబర్ నెట్ లో జరిగిన, జరుగుతున్న పరిణామాలను వివరించినట్లు తెలిపారు.. పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఏపీ ఫైబర్ నెట్ సేవలను రాష్ట్రంలో విస్తృత పరచాలని సూచించారన్నారు. అలానే కనెక్టివిటీని పెంచుతూ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సూచించారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు అందించాలని దానికి ప్రణాళిక రూపొందించాలని చెప్పారన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారన్నారు..

# ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలి

● ఘనంగా జిల్లా స్థాయి పర్యావరణ సైన్స్ కాంగ్రెస్-2024. ● 56 పాఠశాల నుంచి 187 మంది విద్యార్థులు హాజరు





**కాకినాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలని కాకినాడ ఉపవిద్యాశాఖాధికారి నాయుడు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జగన్నాథపురం ఎమ్.ఎస్.ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు జిల్లా స్థాయి పర్యావరణ సైన్స్ కాంగ్రెస్–2014 నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త నుంచి సంపద అనే విషయంపై నమూనా ప్రదర్శన, వ్యర్థప దార్థాల పునఃచక్రీయ ప్రక్రియ అనే విషయంపై పోస్టరు ప్రజెంటేషన్, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు జిల్లాలో వివిధ మండలల నుంచి 56 పాఠశాల నుంచి 187 మంది విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ ఉపవిద్యాశాఖాధికారి నాయుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించడం,ప్రకృతితో కలిసి జీవించడం ద్వారానే మనిషి మనుగడ సరైన మార్గంలో ముందుకు సాగుతుందన్నారు.మన జీవితాలను మార్చేందుకు అదే విధంగా పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మన జీవన విధానంలో మార్పులు రావలసిన అవసరం ఉందని,దీన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జీవకోటికి ఆధారం ప్రాణవాయువు, అటువంటి ప్రాణవాయువునిచ్చే చెట్లను పరిరక్షించకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు, పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన ధరిత్రి నిర్మాణం అవసరమన్నారు.ఏపీ ఎన్ జి సి జిల్లా సమన్వయ కర్త కె.వి.కె. మహేశ్వరరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం జీవితంలో భాగం కావాలన్నారు. మండల విద్యాశాఖాధికారి సి.హెచ్.రవి మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం గురించి విద్యార్థి దశ నుంచే పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. బాలవేదిక జిల్లా సమన్వయకర్త నోరి బలరామకృష్ణ ఆలపించిన పర్యావరణ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. పిల్లి గోవిందరాజులు పప్పెట్రి ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఏపీ.ఎన్.జి.సి క్లసర్ కో–ఆర్డినేటర్లు వి.ఎస్.వి రమణ మూర్తి,ఎన్. వీరభద్రరావు, కె.కిరణ్ కుమారి, ఉపాధ్యాయులు ఎమ్.వి.ఎస్ రామకృష్ణ, జి.శ్రీనివాస్,విద్యార్థులు, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల్లో మనోధైర్యం కల్పించాలి - మైలవరం సివిల్ కోర్టు జడ్జి శైలజ

● భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం








**మైలవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** దివ్యాంగు పట్ల చిన్నచూపు తగదని వరిలో మనోధైర్యం కల్పించాలని మైలవరం సివిల్ కోర్టు జడ్జి ఎం.శైలజ అన్నారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్స వాన్ని పురస్కరించుకొని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రం లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించి భోజనంతోపాటు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలవరం సివిల్ కోర్టు జడ్జి శైలజ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక లోపం ఉన్నప్పటికీ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని,వారికోసం ప్రత్యేక శిక్షణకేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఔన్నోత్యాన్ని చాటుకున్న మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ వారిని జడ్జి శైలజ ప్రత్యేకంగా అభినందించారు. కోయ సుధ మాట్లాడుతూ దాతల సహాయ సహకారంతో ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమ నిర్వహణకు ముందుకు వచ్చి సహకరించిన దాతలు ఎం.లలితశ్రీ (టీచర్),ఝాన్సీ లక్ష్మీ భాయి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం జడ్జి చేతులు మీదుగా చిన్నారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడి ప్రసాద్, మోడల్ స్కూల్ హెచ్ఎం నాగలత,ఐ ఈ ఆర్ టి లు కనకదుర్గ, రాధా రాణి, ట్రస్ట్ కోశాధికారి డి.విజయలక్ష్మి, ట్రస్ట్ సభ్య లు జి.సుబ్బయ్య, ఝాన్సీ లక్ష్మీబాయి, డి.మాధవి, కె.నాగమణి, కె.కవిత పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు

● కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి




**హైదరాబాద్,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి, మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీం సభ్యులు మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియా కాలనీ నందు వివిధ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సమాజంలో మీద బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించడం చాలా గొప్ప విషయం యలమంచి కిరణ్ కుమార్ సేవలు చాలా గొప్పవన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని సర్వేజనా సుఖినోభవంతు అని, ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేయాలనీ, సమాజం మనకేమిచ్చిందని కాదు సమాజానికి మనం ఏం చేస్తున్నాం అనేది ముఖ్యమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలనీ, అప్పుడే సమాజం బాగుంటుంది అని భేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ , కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ లు పాల్గొన్నారు. యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ, ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత వేసవి కాలంలో చలి వేంద్రాలు, మజ్జిగ సెంటర్ లు, విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు ఉచితంగా అందిస్తూ నేడు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించటం గొప్ప పరిణామని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకముల్లైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న శేరిలింగంపల్లి నియోజాక వర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజక వర్గ ఇన్చార్జి బండి రమేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. సుమారుగా 500 లమంది వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముమ్వా సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి వీరమల్ల వీరేందర్ గౌడ్,బాలింగ్ యాదగిరి గౌడ్,మన్నేపల్లి సాంబశివరావు, డి .ఎస్.ఆర్.కె., శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు రమేష్ యాదవ్ అడ్వకేట్, త్రినాథ్ యాదవ్, సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు గోకుల్ శివకుమార్ యాదవ్,ప్రసాద్,సత్యనారాయణ,బాబ్జీ, పద్మిని ప్రియదర్శిని,నల్లమల రమేష్, దోర్నాల రవికుమార్ గౌడ్, రాంచందర్, బాలకృష్ణ, భరత్ శరత్, కృష్ణ, వంశీ, ప్రవీణ్, చారి, రమేష్, జగదీష్, వినోద్, వినయ్, శ్రీకాంత్, మధు, సాంబశివ రావు, సదానంద్, ప్రణీత్, శివ, చరణ్, కిరణ్, నాగసాయి, సాయినిఖిల్, రాజేష్,రామ్, ప్రవీణ్,రాంబాబు, సత్యం, చిరంజీవి, కొల్లిశ్రీనివాస్,నవీన్,బాలమురళి,శేషు,రవీంద్ర,సత్య తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థులకు ఉచిత డీఎస్‌సీ శిక్షణ

● ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

● మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ ఎస్‌కే ఫర్జానా బేగం

**విజయవాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ఉచిత డీఎస్‌సీ శిక్షణకు అర్హులైన మైనారిటీ విద్యార్థుల (ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పార్శీలు, జైనులు) నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎస్.కె.ఫర్జానా బేగం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. www.apcedmmwd.org వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు డైరెక్టర్, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్, స్వాతి థియేటర్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ–520012 (ఫోన్: 0866 – 2970567)లో సంప్రదించాలని సూచించారు.

# కృత్తివెన్ను మండలంలో రెండు లక్షలకు పైగా ఆడిట్ రికవరీ - సైదారావు



**కృత్తివెన్ను,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** మండల పరిషత్ కార్యాలయం కృత్తివెన్ను వద్ద మంగళవారం నాడు సామాజిక తనిఖీ ప్రజావేదికను పి డి ఎన్ వి శివప్రసాద్ సమక్షంలో నిర్వహించారు. ప్రజా వేదిక లో భాగంగా మండల పరిధిలో గల 16 గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ బృందాలు వారం రోజులుగా నిర్వహించిన తనిఖీ నివేదికలను సమర్పించడం జరిగిందని,రెండు లక్షల పదిహేడు వేల రూపాయలు ఆడిట్ రికవరీ చేసినట్లు సైదారావు తెలిపారు. తనిఖీ బృందాలు నిర్వహించిన తనిఖీ నివేదికలను ఆయా గ్రామసభల్లో చదివి వినిపించడం జరిగిందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పర్యవేక్షణను సమగ్రంగా నిర్వహించుటకు,పని దినాలను ఉపాధి హామీ కూలీలు సద్వినియోగపరుచుకుని లబ్ధి పొందేలా తగు చర్యలు తీసుకొనుటకు మరియు ఆడిట్ పర్యవేక్షణకు సంబంధించి సరియగు నిర్ణయాలు తీసుకున్నట్లు పి డి ఎన్ వి శివప్రసాద్ యాదవ్ తెలిపారు.

# ఎడిటోరియల్

## జగన్ కన్నా ముందే.. ప్రజల్లోకి కూటమి.. !

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని.. ప్రభుత్వం గురించి ప్రచారం చేయాలని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలు అవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఏం చేశామన్న దానిపై వివరించాలన్నది సీఎం ప్లాన్. ఈ క్రమంలోనే ముందుగా తన పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు నూరిపోస్తున్నారు. ప్రజల మధ్య ఉండాలని చెబుతున్నారు. దీనికి మరో కారణం కూడా ఉంది. వచ్చే నెల నుంచి జగన్ ప్రజల్లోకి వస్తున్నారు.సాధారణంగా ప్రతిపక్ష నాయకుడు ప్రజల్లోకి వస్తే.. ప్రభుత్వానికి సెగ పెరుగుతుంది. ప్రజలు మరిచిపోయి న అంశాలను కూడా ప్రతిపక్షాలు గుర్తు చేస్తాయి. గతంలో చంద్రబాబు కూడా.. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల మధ్యకు వచ్చాకే.. జగన్ సర్కారుకు ఇసుక వేడి తగిలింది. మద్యం పరిస్థితి తెలిసింది. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూడో ఏడాది నుంచే పెంచడంతో చంద్రబాబు సక్సెస్ కావడానికి ప్రజల్లోకి రావడమే కారణం. ఇదే పని ఇప్పుడు జగన్ కేవలం ఆరుమాసాల్లోనే చేస్తున్నారు.జగన్ ప్రజల మధ్యకు వస్తే.. ఖచ్చితంగా సూపర్ సిక్స్‌పై ప్రజలను రెచ్చగొట్టడం ఖాయం. అదేసమయం లో పన్నులు, విద్యుత్ చార్జీల భారం వంటివాటిని కూడా.. ఆయన లేవనెత్తుతారు. ఇది ఒకరకంగా.. కూటమి ఎన్ని చేసినా.. ఒక్కసారి వ్యతిరేకత అంటూ మొదలైతే.. దానిని తగ్గించడం చంద్రబాబుకు కూడా కష్టమే. 2019 ఎన్నికలకు ముందు ఇదే జరిగింది. ఆయన వంగి వంగి దణ్ణాలు పెట్టినా.. ఎవరూ పట్టించుకోలేదు. అందుకే.. జగన్ కంటే ముందుగానే కూటమి ప్రజల్లోకి రావాలనేది చంద్రబాబు మాట.ప్రజల మధ్యకువెళ్లి.. ప్రభుత్వం ఏం చేస్తున్నదీ చెప్పడం ద్వారా.. జగన్ చేసే ప్రచారానికి ముందే.. తమ ప్రొగ్రెస్‌ను ప్రజలకు వివరించాలని చూస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే.. నాయకులకు సమాచారం కూడా ఇచ్చారు. కానీ, ఇప్పటి వరకు.. తమ్ముళ్లు ఆదిశగా ప్లాన్ చేయలేదు. ఈ నెల 15-20 మధ్యలో ప్రజల మధ్యకు కూటమి నేతలు రావాలని చంద్రబాబు చెబుతున్నారు. కానీ, దీనికి పార్టీ నాయకులు సహా .. బీజేపీ నాయకులు కూడా పెద్దగా రియాక్ట్ కాకపోవడం గమనార్హం. దీంతో చంద్రబాబు ఏం చేస్తారో చూడాలి.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మండలం ప్రమాదవశాత్తు కానూరు గ్రామానికి చెందిన ఓ నిరు పేద పూరీలు అగ్నికి దగ్ధమైంది. నిరుపేదలైన ఇంటి యాజమానులు దీనవస్థ స్థితినీ చూసి చలించిన కృష్ణా జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు , మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోపు సత్యనారాయణ స్పందించి తన వంతు ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులు అందించారు. ప్రభుత్వం తరఫున 25 కేజీల బియ్యంను బాధితుడైన ఈమని సత్యనారాయణకు అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం ను త్వరత గతిన బాధితులకు అందించాలని గ్రామ విఆర్ఓ ను ఆదేశించారు. బాధిత కుటుంబానికి ఎటువంటి సహాయం కావాలన్నా తాము ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గొపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, ఈమన ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## వరదలు వచ్చి మూడు నెలలైనా గుంటలు పుడ్చని అధికారులు

### ప్రజల ప్రాణాలు పోతే కానీ పని చేయరా?

**జగ్గయ్యపేట డిసెంబర్ 3 (వార్తా ప్రభ )** పట్టణ పరిధిలో మూడు నెలల కింద వచ్చిన వరదలు వల్ల ఏర్పడ్డ గుంటలను అధికారులు ఇప్పటివరకు పూడ్చలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట ఎవరైనా ఆ గుంటలలో పడి చనిపోతే గాని అధికారులు స్పందించరా అని ప్రశ్నిస్తున్నారు?. మూడు నెలల క్రితం వచ్చిన వరదల కారణంగా పట్టణంలోని ఆర్టీసీ కాలనీ పరిధిలోని



వేపల వాగు ఉధృతి కారణంగా వాగు బ్రిడ్జిల పిల్లర్లు, బ్రిడ్జిల పక్కన, రోడ్డు పక్కన మట్టి కోతకు గురై సుమారు 10 నుంచి 15 అడుగుల మేర గుంటలు ఏర్పడ్డాయి, స్థానిక అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా మట్టితో గుంటలను పూడ్చడం లేదని, రాత్రి సమయాలలో చీకటిలో కనపడక గుంటలలో పడి మరణిస్తే బాధ్యత ఎవరు వహిస్తారని?, రోడ్డు కింద మట్టి కొట్టుకుపోయి సీసీ రోడ్డు కూడా విరిగి పడే పరిస్థితి ఉందని. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు ప్రజల ప్రాణాల పట్ల బాధ్యత యువతంగా వ్యవహరించకపోవడం దారుణం అని. కనీసం నాయకులైన స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు మేల్కొని ఆర్టీసీ కాలనీలోని గుంటలను పూడ్చాలని, లేకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఆర్టీసీ కాలనీ వాసులు తెలియజేస్తున్నారు.

# రైతులు పంటల బీమా చేసుకోండి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి పి.సత్యవాణి



**చేజర్ల డిసెంబర్ 3 (వార్తాప్రభ)** మండలంలోని ఏటూరు వావిలేరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంని మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖా అధికారి శ్రీమతి పి.సత్యవాణి పాల్గొన్నారు. రైతులకు అధిక యూరియా వాడటం వలన కలిగే అనర్థాలను రైతులకు వివరించారు. మోతాదుకు మించి యూరియా వాడటం వలన పురుగులు తెగుళ్ల ఉధృతి పెరుగుతుందని దానికి మరల పురుగుమందులు తెగులు మందులకు కొట్టుటకు అధిక పెట్టుబడి అవుతుందన్నారు. ఏడిఏ నర్సోజి రావు మాట్లాడుతూ వరి పంట నాట్లు వేసే దగ్గర నుండి పంట కోసే వరకు చేయవలసిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పొదలకూరు ఏడిఏ శివ నాయక్ మాట్లాడుతూ వరి మరియు మినుములోని చీడపీడలు వాటి నివారణ చర్యలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు.పంటల బీమా గురించి చేజర్ల మండల వ్యవసాయ అధికారి శశిధర్ రైతులకు వివరిస్తూ వరి ఒక ఎకరాకి 168 రూపాయలు ప్రీమియం పడుతుందని ఇది డిసెంబర్ 31 వరకు ఉంటుందని తెలిపారు.అలాగే మినుము ఎకరాకి 38 రూపాయలు 15 డిసెంబర్ వరకు పచ్చిశనగా ఎకరాకు 56 రూపాయలు డిసెంబరు 15 వరకు పెసర ఒక ఎకరాకు 36 రూపాయలు చొప్పున డిసెంబర్ 15 వరకు చివరి తేదీగా పరిగణిస్తూ ఈ విధంగా రైతులు పంటల బీమా ప్రీమియం కట్టుకోవాలని తెలిపారు.బ్యాంకులలో లోను తీసుకున్న రైతులకు బ్యాంకు వారు ప్రీమియం చెల్లిస్తారు.లోను తీసుకోని రైతులు తప్పనిసరిగా పంటల బీమా కట్టుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారితో పాటు వ్యవసాయ కార్యాలయంలోని వ్యవసాయ శాఖ అధికారులు మరియు వివిఎ సూర్యనారాయణ గ్రామ సర్పంచి కె నాగభూషణమ్మ మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సామాజిక సేవాభిలాషి డాక్టర్ దివంగత ఆకుల రాజ్ కుమార్

- ప్రకృతి విపత్తుల్లో పేదలకు అండదండగా నిలిచిన డాక్టర్ ఆకుల రాజ్ కుమార్
- కుటుంబ సభ్యులు, స్నేహితులు, మరువలేని దివంగత ఆకుల రాజ్ కుమార్ జ్ఞాపకాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 3: (వార్తా ప్రభ ప్రతినిధి)**వైద్యులు గా శాస్త్ర చికిత్స తో ప్రాణాలు నిలబెట్టి, ప్రకృతి విపత్తుల్లో మానవతా దృక్పథంతో సామాజిక సేవలు అందించిన దివంగత యువ డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ అకాల మృతి ని ఎవ్వరూ జీర్ణించుకోలేక పోతున్నారు. కుటుంబ సభ్యులను, స్నేహితులను ఆయన జ్ఞాపకాలు వెంటాడుతున్నాయి.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలను తెలిసిన వ్యక్తిగా ఆపద సమయాల్లో వారికి నేనున్నానంటూ భరోసానిచ్చిన యువ వైద్యులు గా డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ కు ప్రజల్లో మంచి పేరు ఉంది. ఓ పక్క చదువులు సాగిస్తూ మరోపక్క సామాజిక సేవాభిలాషతో పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాల్ని చురుకుగా నిర్వహించే డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ మృతి చెందడం ఎంతో బాధాకరమని పలువురు ప్రముఖులు పేర్కొంటున్నారు. పేద ప్రజల కష్టాల పట్ల సానుభూతితో ఆయన పేద ప్రజలకు అండదండగా నిలిచి తన స్వల్ప జీవిత కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. తన తండ్రి ఆకుల శ్రీనివాస్ కుమార్ నుంచి సేవా వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న డాక్టర్ రాజకుమార్ సామాజిక సేవలను అనేకం అందజేశారు.కరోనా సంక్షోభ సమయంలో డాక్టర్ రాజ్ కుమార్ ఎందరికో వైద్య సేవలు అందించారు. అనేకమందికి సాయంచేశారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలెండర్ ల కొరత ఏర్పడినపుడు తన సొంతడబ్బుతో సిలెండర్ కొని ఇబ్బందులు తీర్చారు. ఆ సమయం లో విజయవాడ లో ఎక్కడా వైద్య సాయం అందక, కరొనాతో బాధపడుతున్న ఫిరోజ్ ఖాన్ అనే వ్యక్తి ని సూర్యాపేట లో చికిత్స చేయించి అతని ప్రాణాలు కాపాడారు.ఇటీవల విజయవాడ ని ముంచెత్తిన బుడమేరు వరదల సమయంలో వరద బాధితులను ఆదు కోవడానికి తన తండ్రి ఆకుల శ్రీనివాసకుమార్, సోదరుడు ఇంజనీర్ ఆకుల విజయకుమార్ తో కలసి తమ సొంత నిధులతో భవానీపురం, సితార సెంటర్, హెచ్ బి కాలనీ, వెల్లంపల్లి కాలనీ, పోలీస్ స్టేషన్ రోడ్, ఎంబిఆర్ పార్క్, గద్దే రామ్మోహనరావు పార్క్, ఇంద్రకీలాద్రి అపార్ట్మెంట్, నాలుగు స్తంభాల సెంటర్, కబెలా సెంటర్ ,ఊర్మిళ నగర్, దేశు సుబ్బారావు కల్యాణ మండపం, తదితర ప్రాంతాలలోని వరద బాధితులకు ట్రాక్టర్ల ద్వారా మంచినీరు, పాల పాకెట్లు, బిస్కట్ పాకెట్స్,ఫుడ్ పాకెట్ లు తన సొంత నిధులతో పంచిపెట్టి ఆపన్నులను, అన్నార్తు లను ఆదుకొన్నారు. తన సేవా నిరతిని చాటుకున్నారు. ఎంతో ఓరిమి తో సౌజన్యం తో ప్రేమతో అందర్ని ఆప్యాయంగా పలకరించడం డాక్టర్ రాజ్ కుమార్ నైజం. ఆయన స్నేహానికి మారుపేరుగా నిలిచారు. ఇటువంటి నేపథ్యం ఉన్న డాక్టర్ రాజ్ కుమార్ మానసిక ఒత్తిడికి గురై ఆకస్మికంగా తనువు చాలించడం దురదృష్టకరమని ఎంతోమంది ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. డాక్టర్ రాజ్ కుమార్ మృతి వార్త ఆయన బంధుమిత్రులను, సహచర వైద్యులను దిగ్భ్రాంతికి గురి చేసింది.డాక్టర్ ఆకుల రాజకుమార్ ఆకస్మిక మృతికి నిమ్రా మెడికల్ కాలేజీలో యాజమాన్యం, సిబ్బంది, సహచర మెడికోలు సంతాప సభ నిర్వహించి నివాళి అర్పించారు.కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ,కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు, మాజీ మంత్రివెలంపల్లి శ్రీనివాసరావు, పిసిసి మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొలనుకొండ శివాజీ, నరహరిశెట్టి నరసింహారావు , వైఎస్ ఆర్ సిపి నాయకులు దేవినేని అవినాష్, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ తూర్పు శాసన సభతులు గద్దే రామమోహన్, మాజీ శాసన సభ్యులు సామినేని ఉదయభాను ,మాజీ మంత్రి జోగి రమేష్ తదితరులు పుత్ర శోకం తో తీవ్ర మనస్థాపానికి గురైన ఆకుల శ్రీనివాస కుమార్ ను పరామర్శించి ఓదార్చారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అయోధ్య రామిరెడ్డి ఆకులశ్రీనివాస్ కుమార్ ను ఫోన్ లో పలకరించి పరామర్శించారు. ఇంక అనేకమంది నాయకులు, వ్యాపారస్తులు, సన్నిహితులు ఆకుల ని కలిసి తమ సంతాపం తెలియజేసారు. శోక సంతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపంతెలియజేశారు

# బాల్యవివాహాలు చట్టరీత్యానేరం- గీతాంజలిశర్మ.

**మచిలీపట్నం డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చట్టాన్ని అతిక్రమించి బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులు బాధ్యులవుతారని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ హెచ్చరించారు. మంగళవారం జడ్పీ కన్వెన్షన్ హాల్లో జరిగిన కిశోరి వికాసం జిల్లాస్థాయి టీఓటిలకు, మండలస్థాయి టీఓటిలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని, అలా కాకుండా చిన్నతనంలోనే వివాహం చేసినచో తల్లిదండ్రులు శిక్షకు గురవుతారని అన్నారు. పితృస్వామ్య వ్యవస్థ నడిచిన రోజులలో బాల్య వివాహాలు జరిగేవని, నేడు ఆడపిల్లలు పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, బాల్య వివాహాలు జరిపి వారి భవిష్యత్తును నాశనం చేయవద్దని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం 14 సంవత్సరంలలోపు బాల బాలికలకు స్వేచ్ఛాయుత జీవితం గడిపే హక్కు కల్పించిందని, కానీ కొన్నిచోట్ల బాల కార్మిక వ్యవస్థ నడుస్తుందని, ఎవరైనా 14 సంవత్సరల లోపు బాలబాలికలను పనిలో పెట్టుకుంటే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బాలికల పరిరక్షణ కోసం ప్రభుత్వం చైల్డ్ హెల్ప్ లైన్1098 ఏర్పాటు చేసిందని ఎవరైనా సమస్య ఉన్నవారు ఈ నెంబర్ కు కాల్ చేయాలన్నారు. మహిళలు గృహహింసకు గురైనా, పనిచేసే




చోట మానసిక వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, ఆడపిల్లల అక్రమ రవాణా నివారణ, సహాయం కొరకు సఖి వన్ స్టాప్ సెంటర్ హెల్ప్లైన్181 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. గృహహింస అంటే శారీరకంగా హింసించటమేకాదు, మాటలద్వారా,లైంగికంగా,ఆర్థికపరంగావేధించినా,భయపెట్టినా,బెదిరించినాగృహహింసలో భాగమేనన్నారు. కృష్ణాజిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి సువర్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి,డి ఎం హెచ్ వో గీతాబాయి,ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి, శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

# వాలంటరీ వ్యవస్థని కొనసాగించాలి

### - విజయవాడ వన్ టౌన్ లో గొల్లపల్లి గట్టు దగ్గర వాలంటీర్లు ధర్నా




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వాలంటరీ వ్యవస్థ కొనసాగించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విజయవాడ వాలంటీర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ , రాష్ట్ర కార్యదర్శి జి మమత మాట్లాడుతూ వాలంటీర్లు జీవితాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్డీఏ కూటమి చేసిన హామీల ప్రకటనలు చాలా బాధాకరంగా ఉందని, ఉగాది పండగ రోజున శుభవార్త చెప్తానని నమ్మ పలికి వాలంటీర్ల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు వాలంటీర్ల జీవితాలను తారుమారు చేశారని, శాసనమండలి సమావేశాల్లో వాలంటీర్ వ్యవస్థ లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రకటించడం విచిత్రంగా ఉందని, ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎన్డీఏ కుటమికి వాలంటీర్లు వ్యవస్థ లేదు అనే విషయం తెలియదా అని , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వాలంటీర్లు చేసిన హామీ ప్రకారం వాలంటీర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ప్రకారం 2,60,000 మంది వాలంటీర్లకు న్యాయం చేస్తూ ప్రకటించాలని, వాలంటీర్ల వ్యవస్థ లేదని మంత్రి ప్రకటించడం సిగ్గుచేటని ఎన్నికల సమయంలో వాలంటీర్ల వ్యవస్థను గత ప్రభుత్వం అన్యాయం చేసిందనే విషయం ఈ ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడు నిబద్ధత నిలబెట్టుకోవాలని గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ గురించి సరైనటువంటి పద్ధతి ప్రకారం నియామకాలు చేయకపోతే ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఉన్నటువంటి వాలంటీర్లను కొనసాగిస్తూ వాళ్లకు ఉద్యోగ భద్రత కలిగిస్తూ ప్రస్తుతం ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో రాజకుమార్, ,దమ్ము రమేష్, అబ్దుల్లాజిలాని, కె.సుసన్న, బి.హైమవతి, వి.కల్పన, బి.అమృత లక్ష్మి, కె.మహాలక్ష్మి తదితర వాలంటీర్లు పాల్గొన్నారు.

## అఖిలభారత బాక్సింగ్ పోటీలకు కెబిఎన్ విద్యార్థులు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పంజాబ్ లోని గురునానక్ దేవ్ యూనివర్శిటీలో మహిళలు, పురుషుల విభాగాల్లో త్వరలో జరుగబోయే అఖిల భారత స్థాయి బాక్సింగ్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కె.బి.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. మంగళవారం కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నవంబరు 29న ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన కృష్ణా యూనివర్శిటీ అంతర కళాశాలల పురుషులు, మహిళల బాక్సింగ్ పోటీల్లో విజయం సాధించడం ద్వారా జాతీయ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. పురుషుల విభాగంలో ఎం.శ్రీను, వై.వినయ్, జి.వీరాంజనేయులు, బి.ద్రావిడ్, మహిళల విభాగంలో వి.రక్షిత, దీపాంజలి, ఆర్.రోహిణి, ఎస్.కె.నస్రీన్ అర్హత సాధించారన్నారు. కృష్ణా యూనివర్శిటీలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ బాక్సింగ్ అవార్డు కూడా తమ విద్యార్థులు గెలుచుకున్నారని చెప్పారు. విజేతలను హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, వ్యాయామ విభాగాధిపతి డి. హేమచంద్రరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్ రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ వీరిని అభినందించారు.

## పుట్టిన ఊరిలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

### తన సొంత గ్రామం అయిన పడమటిపాలెం లో పర్యటించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గిరిధర్ రెడ్డి



**సంగం, డిసెంబర్ 03 (వార్తప్రభ)**: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలం లోని తన సొంత గ్రామమైన పడమటిపాలెం గ్రామం లో నెల్లూరు రూరల్ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పర్యటించారు. రేపటి నుండి నెల్లూరు లో గడప గడపకు గిరిధర్ రెడ్డి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సొంత గ్రామం లో గ్రామ దేవత మహాలక్ష్మమ్మ ఆలయం, సాయిబాబా ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఆలయాల్లో పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామస్థుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం ప్రజల్లో ఉండటమే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నా లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చి భిక్ష పెట్టిన నెల్లూరు రూరల్ ప్రజల రుణం తీర్చుకోవడం కోసమే ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో ప్రతి గడపలో ఉన్న కుటుంబ సభ్యులు మా కుటుంబ సభ్యులుగా భావించి వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రతి ఇంటికి వెళ్తున్నానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానికులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటు తో రైతు మృతి

### పంట పొలాల్లో పనిచేసుకుంటున్న భార్యాభర్తల పై పడిన పిడుగు భర్త మృతి, భార్య పరిస్థితి విషమం

**సంగం, డిసెంబర్ 03 (వార్తప్రభ):** నెల్లూరు జిల్లా సంగం మండలం



మర్రిపాడు గ్రామంలో మంగళవారం పిడుగు పాటు తో చిట్టిబోయిన వెంకటేశ్వర్లు (47) అనే రైతు మృతి చెందాడు. గ్రామం లో చిట్టిబోయిన వెంకటేశ్వర్లు భార్య ఆది లక్ష్మమ్మతో కలిసి పొలాల్లో వరి నాట్లు కోసం వెళ్లి పనులు చేస్తుండగా ఉరుములు, మెరుపులతో వారు పిడుగు పాటుకు గురయ్యారు. దాంతో వెంకటేశ్వర్లు మాత్రం అక్కడికక్కడే చనిపోయారు. భార్య ఆదిలక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. మృతునికి ఇద్దరు సంతానం ఉన్నారు. వెంకటేశ్వర్లు మృతి తో గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బుక్కు కీపర్ లు అక్రమ తొలగింపులు పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**విస్సన్నపేట డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో వెలుగు కార్యాలయంలో తమను అక్రమంగా తొలగించారని కొంతమంది బుక్ కిపర్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వెలుగు ఆఫీసులో జరిగిన అవినీతిపై నవంబర్ 18వ తేదీన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా 20వ తేదీన డిఆర్డిఏ అధికారులు విచారణ చేశారని ఆధారాలు ఇవ్వమని వారు అడగగా జిల్లా కలెక్టర్ కు మాత్రమే ఇస్తామని నాడు చెప్పామని నేడు తాము స్వయంగా వెళ్లి వారికి అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరిట ప్రజల సొమ్ము వృధా!!

**● ఏం సాధించారని విజయోత్సవ సభలు, వేడుకలు ● తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీనే కారణం ● దేశాభివృద్ధి, రక్షణ బిజేపీతోనే సాధ్యం ● బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా పాలన పేరిట ప్రజల సొమ్ము వృధా చేస్తూ సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండెబోయిన లక్ష్మణ్ యాదవ్. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటనలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల తీరును తీవ్రస్థాయిలో ఎండగట్టారు. ఏం సాధించారని విజయోత్సవ సభలు, వేడుకలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీనే కారణం అని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాభివృద్ధి, రక్షణ బీజేపీతోనే సాధ్యం అని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధితో దూసుకుపోతున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఎంతటి పేరు ప్రఖ్యాతలు, అభివృద్ధిని సాధించినా కూడా సాదాసీదాగా వ్యవహరించే నేతలు కేవలం బిజెపి పార్టీలోనే ఉంటారని అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా చేసింది గోరంత అయితే చెప్పుకునేది కొండంతలాగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# ప్రతి ప్రజా సమస్య శాశ్వత పరిష్కారంకు చర్యలు తీసుకుంటున్నాం.

**-అధికారులు కలిసి పాదయాత్రలో కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 3 (వార్తాప్రభ) ::**శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీ పరిసర ప్రాంతలలో డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి మరియు వివిధ విభాగల అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కార మార్గాన్ని అందించేలా పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యంగా రాజీవ్ గృహకల్ప సురభి కాలనీ సరిహద్దులో వర్షాలకు వరద నీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు పటిష్టమైన శాశ్వత పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేయమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డివిజన్ లోని పలు కాలనీలలో,బస్తీల్లో మంచినీటి లోప్రెషర్ మరియు సేవారేజ్ ఓవర్ ఫ్లో సమస్యల తీవ్రత అధికమయ్యిందని వాటి పరిష్కారానికి జలమండలి అధికారులు వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.బస్తీలోని చెట్ల కొమ్మలకు కీటకాలు చేరి బస్తీ వాసులకు ఇబ్బందికరంగా మారినందువల్ల అర్బన్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బందితో చెట్ల కొమ్మలు తొలగించాలని కార్పొరేటర్ సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారమందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిపార్ట్మెంట్ ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్,వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డీఈ ఆనంద్,ఏఈ భాస్కర్, హెచ్ ఎం డబ్ల్యు ఎస్%డ%ఎస్ బి వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, తారానగర్ ఎలక్ట్రికల్ సెక్షన్ సబ్ ఇంజనీర్ వరుణ్,వార్డ్ మెంబర్ శ్రీకళ,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,సురభి కళాకారుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్లు చంద్రశేఖర్,వెంకట్ రెడ్డి, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,కోదండరావు, జయకృష్ణ,భాను,జితేంద్ర, యమున,సుధామాలిని,జై శంకర్,గోపికాంత్,వాణి,దుర్గా ప్రసాద్,జిహెచ్ ఎంసి సిబ్బంది మరియు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వాసంతి ఫ్రైడ్ చికెన్ (వి ఎఫ్ సి)ప్రారంభించిన శ్రీరామ్ ధనుంజయ చిన్నబాబు



**జగ్గయ్యపేట డిసెంబర్ 3 (వార్తప్రభ)** జగ్గయ్యపేట పట్టణంలో జె ఆర్ సి కాలేజ్ రోడ్డులో శ్రీరామ్ కాంప్లెక్స్ నందు వాసంతి ఫ్రైడ్ చికెన్ (వి ఎఫ్ సి) బ్రాంచ్ ను తెలుగుదేశం నాయకుడు నియోజకవర్గ శాసనసభ్యుల వారి సోదరుడు శ్రీరామ్ ధనుంజయ చినబాబు మంగళవారం నాడు ప్రారంభించారు. నిర్వాహకురాలు వాసంతి మాట్లాడుతూ ఫుడ్ లవర్స్ కోసం వెజ్, చికెన్ స్నాక్స్, శాండ్విచ్, బర్గర్స్, పిజ్జా, పాస్తా, జ్యూసులు, మిల్క్ షేక్స్, ఐస్ క్రీమ్స్, కోల్డ్ కాఫీ, మొదలైనవి, రుచికరంగా, మంచి నాణ్యతతో తయారు చేసి ఇస్తామని తెలియజేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మరియు కౌన్సిలర్లు వాసంతి ఫ్రైడ్ చికెన్ సందర్శించి వారికి వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ఎమ్మెల్యే కామినేని జన్మదిన వేడుకలు.

**భారీ సంఖ్యలో పాల్గొన్న అభిమానులు,**

**సేవా కార్యక్రమాలు,రక్తదాన శిబిరం ఏర్పాటు,వృద్ధులకు చీరలు పంపిణీ**



**కైకలూరు డిసెంబర్ 3 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజక వర్గం,కైకలూరు మండలం,కైకలూరు లో నియోజకవర్గ పెద్దాయన మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ 78 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భ ంగా బ్లడ్ బ్యాంక్ ని పరిశీలించి,కేక్ కట్ చేసి శు భాకాంక్షలు



తెలిపిన మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు, ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో 100 మంది వృద్ధులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడినాడ బాబు, క్రిస్టియన్ సెల్ నాయకులు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కైకలూరు సర్పంచ్ దానం నవరత్న కుమారి,కె.వి.యన్.యమ్ నాయుడు,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్(బాబి), నల్లగోపుఎ.యన్.బాబు,వడుపు ప్రసాద్, గరికిపాటి రాజా,అట్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం



**సమిష్టి కృషితోనే పార్టీ బలోపేతం**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**గిద్దలూరు, డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, గ్రామాల్లో సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేయాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని చీతిరాల కళ్యాణ మండపంలో బెస్తవారిపేట మండలం మరియు రాచర్ల మండల తెలుగుదేశం కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రము అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికే సీఎం చంద్రబాబు నాయుడు గారు ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయమని, ప్రభుత్వం చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట, రాచర్ల మండల అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డి, కటికే యోగానంద్, ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహా యాదవ్, మరియు బెస్తవారిపేట, రాచర్ల మండలాల పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ఏడాది పాలన ఒక చరిత్ర!!

**● ఎన్నికల హామీలన్నీ అమలుపరిచిన అభయహస్తం ● బుధవారం సీఎం సభని విజయవంతం చేయండి ● ఐటీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి: డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన ఒక చరిత్ర అని అన్నారు ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు బుధవారం నాటి సీఎం సభ, ప్రభుత్వ ఏడాది పాలన ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల హామీలన్నీ అమలుపరిచి అభయహస్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. యువశక్తి యువ వికాస విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. సభ కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపే విధంగా భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులు, ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

**ప్రగతిశీల యువజన సంఘం. (పి వై ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య**



**తొర్రూర్ డిసెంబర్ 3(వార్తా ప్రభ)**స్థానిక పట్టణ కేంద్రం లో30 పడకల తో కొనసాగుతున్న ప్రభుత్వ ఆస్పటల్ లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్యఅన్నారు. పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు తోరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీసం మంచినీరు,మూత్రశాల సౌకర్యం కూడా లేదని అన్నారు.అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని పేరుతో కాలయాపన చేయటం అవసరమగు మందులను అందుబాటులో ఉంచకపోవడం లాంటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఏడు నెలల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ఆ ప్రయత్నాలు ఏవి కనిపించడం లేదని ఆయన అన్నారు. 100 పడకల హాస్పిటల్ కు సంబంధించిన స్టాఫ్ నేడు వైద్య సేవలు అందించకుండా కాలయాపన చేయాల్సి వస్తుందని అన్నారు. పేద సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోయి వేలకు వేలు ఖర్చు చేస్తూ వైద్య సేవలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న అవకాశాలు ప్రజలకు దక్కకుండా సరికాదని అన్నారు. దీనిపైజిల్లా కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని తొర్రూరు 100 పడకల హాస్పిటల్ కి సంబంధించిన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని రంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్ మురళి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు



**జగ్గయ్యపేట డిసెంబర్ 3 (వార్తప్రభ)**ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే శ్రావణి అడిషనల్ జూనియర్ జడ్జ్ ఎం శోభ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారి హక్కులకు భంగం వాటిల్లకుండా వారికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. నేటి ప్రభుత్వాలు కూడా వారికి ప్రత్యేక పథకాలను అందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగా సుందర్ రావు ,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ టి యల్ నరసింహారావు , న్యాయవాదులు పి సత్య శ్రీనివాసరావు, వై ధనుంజయుడు, ఎం గోపీనాథ్ ,ఎం బసవరాజు, కే శ్రీనివాసరావు, చిల్లకల్లు, జగ్గయ్యపేట ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది-శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేట డిసెంబర్ 3 (వార్తప్రభ)**ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో సీతారామపురంలో ఎంపీపీ స్కూల్ లో గల భవిత కేంద్రం దివ్యాంగులతో ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు ఏపీ పిఏసి సభ్యులు టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా దివ్యాంగులకు ఇటీవలే నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు కృషి చేస్తూ వారికి ఆర్థికంగా చేయూతనందిస్తున్నదని అన్నారు. ఇటీవలే జగ్గయ్యపేట పట్టణంలో ఉక్కు కళా వేదికలో జరిగిన స్వయం శక్తి విభిన్న ప్రతిభవంతుల సంక్షేమ అభివృద్ధి సభలో దివ్యాంగులు వారికి ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరగా వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా తోడు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు, సూర్యదేవర రాంప్రసాద్, షేక్ మదార్, శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాసరావు, సూర సతీష్,శివరాం నాయక్, ఉదయలక్ష్మి, జానకి, నాగమణి, గోనుగుంట్ల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక విద్యార్థులకు బక్కెట్లు వస్తువులు దుప్పట్ల పంపిణీ



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):** కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో ఉన్న మానసిక పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని వికలాంగుల హక్కులు, మరియు వారి శ్రేయస్సు కోరి వారిని ప్రోత్సహించడానికి మానసికంగా బాధపడుతున్న విద్యార్థులకు చేతనైన సహాయము చేయడానికి గ్రేస్ మినిస్ట్రీస్ సిద్ధంగా ఉంది అని అన్నారు. సమాజంలో చేయవలసిన సేవ ఎంతో ఉందని, మానసిక విద్యార్థులను సమాజము చిన్న చూపు చూడకూడదని, వారిని అభినందించాలని వారి కొరకు దేవుని ప్రార్థించాలని కోరారు. వారికి బకెట్లు, బిస్కెట్లు చాక్లెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత పౌలు, అనిల్, పాఠశాల హెచ్ఎం నరసమ్మ, టీచర్లు ఉషారాణి, చంద్రవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రేస్ మినిస్ట్రీస్ సేవలను అభినందించారు.

# మాంచెస్టర్ ఆఫ్ ఇండియా రామగుండంకు వెలుగులు నింపుతున్నాం!!

**● అర్బన్ ప్రాంతాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నాం**
**● సంక్షేమం, అభివృద్ధి ప్రజా పాలన ఆకాంక్ష**
**● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** మాంచెస్టర్ ఆఫ్ ఇండియా రామగుండంకు వెలుగులు నింపుతున్నాం అని తెలిపారు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్. ఈ మేరకు మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా అర్బన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అర్బన్ ప్రాంతాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. కఠిన నిర్ణయాలు తీసుకొని ప్రజా సౌకర్యం కోసం మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి ప్రజా పాలన ఆకాంక్ష అని అన్నారు. బుధవారం పెద్దపల్లిలో నిర్వహించనున్న సీఎం సభకి భారీ సంఖ్యలో మహిళలు తరలి రావాలి అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్, కమిషనర్, స్వసక్తి సంఘాల మహిళలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని కొనసాగిస్తూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**జగద్గిరిగుట్ట డిసెంబర్ 3 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట శివానగర్ లో 65 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని గత రెండు పర్యాయాలు కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని, అదే అభివృద్ధిని కొనసాగిస్తూ రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్ళ ముందే ఉందని, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే నాయకులకు ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుంది కనుకే మూడవసారి అఖండ మెజారిటీతో గెలిపించారు. అలాగే ప్రజల చేత తిరస్కరించబడిన నాయకులు కొందరు తమ వ్యక్తిగత స్వార్థం కోసం, సొంత వ్యాపారాల అభివృద్ధి కోసం, కుటుంబ వ్యాపార అభివృద్ధి కోసం, పార్టీలు మారుతూ నేడు ప్రజల ముందు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రేలాపనలు చేస్తున్నారన్నారు. కుత్బుల్లాపూర్ లో గత రెండు పర్యాయాలలో దాదాపు 90% పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉంటే ప్రణాళిక బద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు బాబు గౌడ్, శశిధర్, బ్రహ్మానంద చారి, జయకృష్ణ, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, అజం, ఆంజనేయులు యాదవ్, కిరణ్, ఖయ్యూం, విఠల్, బండ మహేందర్, శివానగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజుగౌడ్, రాజేశం గౌడ్, విటల్, వెంకటేశ్వర రెడ్డి, రవీందర్, రాజు, వినయ్, అజార్, తుకారం, వెంకట్ రెడ్డి, మహిళా నాయకురాలు సరస్వతి, శాంత, లక్ష్మి, ఫరానా బేగం, మస్జిద్ ఏ మహమ్మదీయ అధ్యక్షులు అక్బర్, ముర్తుజా, అలీ, మొయిజ్, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తా

**నాకు ఈ అవకాశం కల్పించిన మంత్రి పార్థసారథి కి ధన్యవాదాలు**

**నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఇళయరాజా**

**నూజివీడు,డిసెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమించబడిన బర్రె ఇళయరాజా కు మంగళవారం నెహ్రూ పేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైబ్రరీ వద్ద ఘనంగా సత్కారం జరిగింది. ఈ సందర్భంగా దళిత జేఏసీ నాయకులు నత్తా నాగేశ్వరరావు, నూజివీడు పట్టణ టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి మోచెర్ల కృష్ణంరాజు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నియోజకవర్గంలో దళితులకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో సభ్యునిగా నియమించేందుకు అవకాశం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా నియమించబడిన ఇళయరాజా ఆసుపత్రిలో పేదలకు ఆరోగ్య సేవలు, మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఇళయరాజా మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో తనకు అవకాశం కల్పించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. కమిటీలో సభ్యునిగా నియమించేందుకు సహకారం అందించిన రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి పరిధిలో ఉన్న అన్ని గ్రామాల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానన్నారు. ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించేందుకు కమిటీ సభ్యులు సహకారంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఇళయరాజా తెలిపారు. ఇళయరాజా కు సన్మానం చేసిన వారిలో నెహ్రూపేట ప్రముఖులు మురుదుడ్డి సోమయ్య, నత్తా నిర్మల, జాలాది సుధారాణి, చేబత్తిన పేతురు, తురక పానకాల రావు, కోలవంతి ప్రేమ్ చంద్, కోరు నవీన్, ప్రత్తిపాటి భాగ్యరాజ్, జాలాది రవి, చొక్కా చంటి, బెజ్జం దానియేలు తదితరులు పాల్గొన్నారు.



## భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతి వేడుకలు



కృత్తివెన్ను,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతి ,హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు వారి చిత్ర పటాలకు హెచ్ ఎమ్ ఏసు పాదం,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశపుతొలి రాష్ట్రపతిగా 1950 నుండి 1962 వరకూ భాధ్యతలు నిర్వహించారని,ప్రజలు ఈయనను ప్రేమగా,గౌరవంగా 'బాబూ ' అని పిలిచేవారని అన్నారు.భారతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో,భారత జాతీయ కాంగ్రెస్ లో భారతీయ జాతీయ నాయకునిగా పనిచేశారని,1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం లో మహాత్మా గాంధీ మద్దతు దారునిగా,1941 లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభ వించారని,1948 నుండి1950 వరకూ భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పడిన సంఘానికి అధ్యక్షునిగా ఉన్నారని తెలిపారు.సుప్రసిద్ధ భారత హాకీ ఆటగాడు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ ప్రపంచ హాకీ క్రీడా కారుల్లో ఒకరని అన్నారు.భారతదేశంలో హాకీ కి స్వర్ణ యుగంగా పరిగణింప దగిన 1928.1932,1936 ఒలంపిక్ క్రీడలలో వరుసగా బంగారు పథకాలను మన దే సానికి అందించిన గొప్ప క్రీడాకారుడు అని కొనియాడారు.ఈయన పేరు మీద భారత ప్రభుత్వం భారత అత్యున్నత క్రీడా అవార్డు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు ను ప్రకటించింది. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్, జె.రాజ్య లక్ష్మి,యేసు బాబు, జి.రాజ్య లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

● మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు



నూజివీడు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : పేద మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాల అందజేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని 4 మండలాల్లో ప్రజల నుంచి అర్జీలు తీసుకోవడం జరుగుతుందనీ, నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్, నియోజకవర్గ టిడిపి నాయకులు కాపా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన నూజివీడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి స్వీకరిస్తున్న అర్జీలను ఆయన పరిశీలించారు. పెన్షన్లు, గృహ నిర్మాణాలకు రుణాలు, భూ సమస్యలు, ఇతర ఏ సమస్యలునైన ప్రజలు సంబంధిత అధికారులకు అర్జీలు రూపంలో తెలియజేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు వాటిని పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలను కేటాయింపు చేయడం జరుగుతుందన్నారు.3, 4 తేదీలు రెండు రోజులు ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. నూజివీడు పట్టణంలో నివసించే లబ్ధిదారులు స్థానిక పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న సచివాలయాల దగ్గర ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని, అక్కడికి వెళ్లి అర్జీలు అధికారులకు అందజేయాలన్నారు. ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాలలో ఉన్న ప్రజలందరూ వారి వారి సమస్యలను అధికారులకు తెలియజేసి ప్రభుత్వ పథకాలను పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్జీల అందజేసేటప్పుడు ఏమైనా సమస్యలు తలెత్తితే స్థానిక నాయకుల సహకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, అన్నవరం మాజీ సర్పంచ్ వీరమాచినేని సత్యనారాయణ, కొలుసు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని విలైనంత త్వరగా మిల్లులకు తరలించాలి-ఏడిఏ శ్రీనివాసరావు

● గణపవరంలో పొలం పిలుస్తోంది






మైలవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : ధాన్యాన్ని విలైనంత త్వరగా మిల్లులకు తరలించాలని మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు పిఏసిఎస్ సిబ్బందిని ఆదేశించారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి తో కలిసి మంగళవారం మండలంలోని గణపవరం రైతు సేవా కేంద్రం నందు వరి పొలాలు మరియు కోత కోసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రబీ సీజనులో మొక్క జొన్న, వరి మరియు శనగ పంట లను ప్రధానంగా పంటల భీమా పథకం క్రింద నోటిఫైడ్ క్రాప్స్ గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు.రబీ 2024 సీజన్ లో బాంకు నుంచి లోను తీసుకున్న రైతులకు ప్రీమియం బ్యాంకు వారు ఎకౌంటులో కట్ చేసి ఇన్స్యూరెన్స్ కంపెనీకి జమచేయటం జరుగుతుందనీ, లోనుతీసుకోని ఓనర్ రైతులు మరియు కౌలు రైతు (CCRC) కార్డు కల కౌలు రైతులు కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ సదుపా యం పొందాలని తెలియజేశారు.వరి పంటకు రైతు ప్రీమియం ఎకరానికి రూ.126 లు,మొక్కజొన్న ఎకరానికి రూ.126లు మరియు శెనగలు ఎకరాని కి రూ.50 లుగా నిర్ణయించటం జరిగింద న్నారు.ప్రీమియం కట్టడానికి ఆఖరు తేదీ వరి పంట కు 31డిసెంబర్ 2024 మరియు మొక్కజొన్న, శెనగలు కు 15 డిసెంబర్ 2024 అనీ, రైతులు ఆర్ ఎస్ కె నందు సంప్రదించాలని రైతులకు సూచించారు.అనంతరం మైలవరం మార్కెట్ యార్డు ను సందర్శించిన ఏడిఏ ఎం.శ్రీనివాసరావు రైతులలో మాట్లాడి ధాన్యాన్ని త్వరగా మిల్లుకు తరలించుకోవలసిందిగా డిసిఎంఎస్ సిబ్బంది కి ఆదేశాలు జారి చేశారు.ఇప్పటి వరకు మైలవరం మండలంలో 210 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించటం జరిగిందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవలసిందిగా కోరారు. రైతుల ధాన్యానికి కావలసిన టార్పాలిన్ పటాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని ఏఎంసి సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు, రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి రానివ్వం

● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.



చల్లపల్లి/అవనిగడ్డ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి రానివ్వమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం అవనిగడ్డ నియోజక వర్గం ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. అధికారులు, రైతులు, మిల్లర్లతో సమీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ ఒక్క రైతుకు సమస్య వచ్చినా పరిష్కారం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు చెల్లించిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నెలల తరబడి ధాన్యం సొమ్ము రైతులకు అందేది కాదని, తమ ప్రభుత్వం రెండు రోజుల్లో ధాన్యం సొమ్ము రైతులకు ఇస్తోందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 1,288 మంది రైతుల నుంచి 9426.6 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.19 కోట్లు చెల్లించినట్లు వివరించారు. తుఫాన్ వాతావరణంపై రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేసినట్లు తెలిపారు. పచ్చి ధాన్యం దాచుకోవటానికి గిడ్డంగులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని, రైతు సేవా కేంద్రాల్లో నిర్ధారణ చేసిన తేమ శాతమే ఫైనల్ అన్నారు. మిల్లులో తేమ శాతం తేడా వస్తే తహసీల్దారుకు సమాచారం అందించి పరిష్కారం చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఏదైనా సమస్య వస్తే నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. తుఫాన్ అనంతర పరిస్థితి తాను ఇప్పటికే పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో ఆయన నియోజకవర్గానికి వస్తారన్నారు. తుఫాన్ వర్షాలకు ధాన్యం తడిచిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. మిల్లర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల పట్ల సానుకూల ధృక్పధంతో పని చేస్తోందన్నారు. ప్రకృతి విపత్తు నేపథ్యంలో ఎదురైన సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, అధికారులు, పలువురు రైతులు మిల్లర్లు పాల్గొన్నారు.

## తప్పుడు రిజిస్ట్రేషన్లు, భూ ఆక్రమణలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

● అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ, శెట్టి బలిజ కార్పోరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ● పలువురికి ఆర్థిక సాయం అందించిన యార్లగడ్డ



గన్నవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో గన్నవరం ఎమ్మెల్యే , ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబులు అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా పలువురికి ఎమ్మెల్యే యార్లగడ్డ ఆర్థిక సాయం అందించారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన ఒంటెల పేరయ్య విజ్ఞప్తి చేస్తూ.. తన భూమిని ఆక్రమించి తనను సాగుచేసుకోకుండా తనపై దాడులకు దిగుతున్నారని.. దయచేసి తన భూమిని ఆక్రమణ నుండి విడిపించి తనకు న్యాయం చేయాలని నేతలకు విజ్ఞప్తి చేశాడు. రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటోడ్రైవర్లు, సూపర్ వైజర్ల సమస్యలను పరిష్కరించి తమను ఏజెన్సీ వ్యవస్థ నుండి తప్పించి మునిసిపాలిటీ పరిధిలోకి తెచ్చి తమకు వేతనాలు చెల్లించాలని పలువురు క్లాప్ ఆటో డ్రైవర్లు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామంలోని తమ భూమికి రిటైర్డ్ ఎమ్మార్వో ద్వారా దొంగ సంతకాలతో పాస్ పుస్తకాలు పుట్టించుకుని రాంబాబు అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడని.. వారు సృష్టించిన దొంగ పాస్ పుస్తకాలను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని అదే గ్రామానికి చెందిన ఇరగదిండ్ల దేవమ్మ నేతలను వేడుకున్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం రెవెన్యూ పరిధిలో తన పుట్టింటి వారు తనకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన భూమిని అధికారులు నిషేధిత జాబితాలో చేర్చారని తన భూమిని నిషేధిత జాబితానుండి తొలగించాలని ఆవుల వేణుకుమారి అనే మహిళ గ్రీవెన్స్ లో నేతలకు విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ రికార్డులను పరిగణలోకి తీసుకోకుండా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చి తన భూమిని మరోకరికి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని.. అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామానికి చెందిన మూల్పూరు వెంకట లక్ష్మీ ప్రసాద్ నేతలకు విజ్ఞప్తి చేశాడు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం కనుమల చెరువు గ్రామానికి చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమ దాయాదులు తమ భూమికి తప్పుడు కాగితాలు సృష్టించుకొని.. తన భూమిలో తనను ఇళ్లు నిర్మించుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని.. వారిపై చర్యలు తీసుకుని తనకు ఇబ్బంది లేకుండా చూడాలని గ్రీవెన్స్ లో నేతలకు ఫిర్యాదు చేశారు.

## డిజిటల్ రూమ్ కు మరో జన్మ



విస్సన్నపేట,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో 1949 వ సంవత్సరంలో ల్యాండ్ లార్డ్ కావలి శంకరరావు కుటుంబీకులచే జిల్లా పరిషత్ హైస్కూల్ నిర్మాణానికి నాలుగు ఎకరాల స్థలాన్ని వితరణగా ఇవ్వటం జరిగింది. ఈ స్కూలు నందు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు దేశ విదేశాలలో అత్యున్నత స్థాయిలో ఎదగటం జరిగింది. ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐ ఎఫ్ ఎస్ గ్రూపు వన్ స్థాయి నుండి శాస్త్రవేత్తలు లెక్చరర్స్ ప్రొఫెసర్ లాయర్స్ సాంకేతిక రాజకీయ ఆర్థిక టెక్నికల్ నాన్ టెక్నికల్, వ్యవసాయం రంగాలలో కూడా ప్రభావంతులుగా పేరు తెచ్చుకున్న వారు తరతరాలుగా ఎందరు ఎందరో ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా భరణిపాడు కందుకూరు దిద్దుపూడి వేంసూర్ వెంకటాపురం వంటి గ్రామాలతో పాటు ఏలూరు జిల్లా ప్రస్తుత చాట్రాయి మండలం గంటిపాడు చిన్నంపేట కోటపాడు పోలవరం కృష్ణారావు పాలెం పర్వతాపురం నాటి పశ్చిమగోదావరి జిల్లా శివపురం నుండి కూడా విద్యార్థిని విద్యార్థులు సైకిళ్లు పై వచ్చి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించేవారు. ఆనాటి నుండి ఈనాటి వరకు విద్యను అభ్యసించిన విద్యార్థులు వారి కుటుంబాలు వారి కుటుంబీకుల జ్ఞాపకార్థం పుట్టినరోజులకు జ్ఞాపికలుగా విరాళాల రూపంలో ధనము మరియు ఆట వస్తువులు భవనాల నిర్మాణం స్టేషనరీ సీసీ కెమెరాలు తదితరాలను అందించడం జరుగుతుంది. అదే బాటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పరంగా అందించిన ప్రొజెక్టర్ రూమును కొత్త సొగసులు అద్ది డిజిటల్ రూమ్ గా నైనానందకారంగా ఏర్పాటు చేయటం జరిగింది. దాతలు జ్ఞాపకాలను జాగ్రత్తగా ఉంచినప్పుడే కొత్త వ్యక్తులు పాతవారిని అనుసరిస్తూ వారి అడుగుజాడలలో తమ వంతు చేయూత ఇచ్చే ఆలోచన కొత్త వారిలో కలుగుతుందని కాబట్టి ఇచ్చిన బహుమతులను జాగ్రత్తగా విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగించవలసిన బాధ్యత సంబంధిత యాజమాన్యంపై ఉంటుందని సర్వత్రా అంటున్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

● సంక్షేమ,ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ● ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్





జి.కొండూరు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందడుగు వేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి వారిని చైతన్య వంతులను చేయడానికి మరింత కృషి జరగాలన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు.సమాజంలో దివ్యాంగు ల పట్ల చిన్నచూపు చూసే వారే అసలైన దివ్యాంగులని అన్నారు.దివ్యాంగులు ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత స్థానంలో ఉంటున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించే అన్ని పథకాలను తెలుసుకొని వాటిని అందిపుచ్చుకోవాల ని తెలియజేశారు.జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం.శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే వనరులను వినియో గించుకోవాలని అన్నారు.విద్యుత్ బల్బు ను కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసిన్ జీవన విధానాన్ని జ్ఞాపకం చేశారు. విశ్వజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ, మానవ సేవే మాధవ సేవ' మదర్ థెరెస్సా చైర్మన్ ఎస్.లిల్లెమ్మ ఆధ్వర్యం లో దివ్యాంగ విద్యార్థులకు బహుమతు లు మరియు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయు డు వి.నరసింహారావు, ప్రత్యేక ఉపాధ్యా యులు సిహెచ్. రత్నకుమారి,ఎం.రాజు, ఫిజి యోథెరపిస్ట్ జి.వినయ్ కుమారి, ఐఇడిఎస్ఎస్ ఉపాధ్యాయులు, వెలగలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎం.అరుణ్ కుమార్, స్థానిక జెడ్పి పాఠశాల ఉపాధ్యాయురా లు వి.రమాదేవి,సి ఆర్ పి నాగలక్ష్మి పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా పరిషత్ సిఇవో,విభిన్న ప్రతిభావంతుల,హిజ్రాల వయోవృద్ధుల సంక్షేమ,సహాయ సంస్థ ఇన్ చార్జి ఏడి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు



కాకినాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా పరిషత్ సిఇవో,విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాల వయోవృద్ధుల సంక్షేమ,సహాయ సంస్థ ఇన్ చార్జి ఏడి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు,కాకినాడ జెఎన్ టియుకె అల్యూమినీ ఆడిటోరియంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అనే పథకాలు ప్రవేశ పెట్టింద న్నారు.వీటిని వారంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేనరిక వివాహాలు లేకుండా చూడాలన్నారు.అంధులకు సొంత భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వయోవృద్ధుల సంక్షేమ శాఖ విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక పాఠశాల ప్రతినిధులు ఎస్పీ రెడ్డి డైరెక్టర్ ఉమా మనోవికాస్ కేంద్రం ,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వై డి రామారావు ,శాంతి వర్ధన్ పాఠశాల పులిమేరు ప్రతినిధి, మహర్షి సాంబమూర్తి ప్రత్యేక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బంది, హృదయ ఆలయ సంస్థ ప్రతినిధులు,సిరి స్పెషల్ స్కూల్ సామర్లకోట ప్రతినిధులు ,అలాగే విభిన్న ప్రతిభా సేవా సంఘాల ప్రతినిధులు సిహెచ్ సుబ్బారావు కో-ఆర్డినేటర్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ సిహెచ్.మణికంఠ స్వామి, అంధుల ఉద్యోగ జిల్లా ప్రెసిడెంట్ పిసురేష్ కుమార్, ప్రెసిడెంట్ జి, ఏడుకొండలరావు, నిమ్మకాయల సురేష్ , సత్య సుబ్రహ్మణ్యం, బి వి సత్యనారాయణ, యు శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా ,బిఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లాల వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సుమారు 500 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి జిల్లా స్థాయి ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన 351 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు ఉత్తమ సేవలు చేయుచున్న 34 మంది సంఘాల ప్రతినిధులకు, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక పాఠశాల ప్రతినిధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాజు,సిహెచ్.సుబ్బారావు,సి. మణికంఠ, వైడి.రామారావు, వేణు, హెచ్ ఎం.ఎల్విన్, బి.వి.వి. సత్యనారాయణ,జి. కొండలరావు,మేడి శెట్టి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బహుమతులు ప్రధానం



నందిగామ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : స్థానిక నెహ్రూ నగర్ లో గల భవిత డే కేర్ సెంటర్లో ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు.భవిత డే కేర్ సెంటర్లో దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఎల్ఏ సౌమ్య ప్రైజులు అందజేసారు.ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు నాయకులు ఏచూరి రాము, కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, కత్తురోజు శ్రీనివాసరాచారి,కౌన్సిలర్ సత్యవతి,శాఖమూరి స్వర్ణలత, మండల ఆర్యవైశ్య అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు ప్రైమరీ మరియు హై స్కూల్ హెచ్ఎంలు, రిసోర్స్ పర్సన్స్ మల్లేశ్వరరావు,శారద తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కలిసిన ఎంపీపీ దంపతులు



విస్సన్నపేట,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పీఎం మనసాక్షి రాజేష్ దంపతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉండాలని రానున్నవన్నీ మంచి రోజులేనని రామకృష్ణారెడ్డి చెప్పినట్లు ఎంపీపీ మీడియాకు తెలియజేశారు.

## మహిళా పోలీసులను సత్కరించిన ఏసీపి, సీఐ




నందిగామ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా పోలీసులను అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏబిజీ తిలక్,సీఐ వైవిల్ నాయుడు లు ఘనంగా సత్కరించి అభినందించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఇటీవల విజయవాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న వివిధ రకాల క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనపరచి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుపొందిన కేతవీరునపాడు, చందాపురం, అడవిరావులపాడు గ్రామ సచివాలయాలకు చెందిన మహిళా పోలీసులను ఏసిపి తిలక్, సి ఐ నాయుడు ఘనంగా సత్కరించారు.

## 48 గంటల్లోనే దొంగను పట్టుకున్న పోలీసులు



నందిగామ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : వేలిముద్రల ఆధారంగా టెక్నాలజీని ఉపయోగించి నేరం జరిగిన 48 గంటలలోనే నందిగామ పోలీసులు దొంగనాది జాగ్రత్తంగా పట్టుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎబిజీ తిలక్ తెలిపిన వివరాల మేరకు గత నెల 30వ తారీఖున మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో పట్టపగలే తాళం పగలగొట్టి బంగారం డబ్బు బూచికి వెళ్ళినట్టు తెలిపారు.గృహ యజమాని పసుపులేటి లక్ష్మి ఫిర్యాదు చేసిన 48 గంటలలోనే సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి ఎల్ నాయుడు ఎస్సై అభిమన్యుతో స్పెషల్ టీం ఏర్పాటు చేసుకొని అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకుని దొంగను చాకచక్యంగా వలపన్ని పట్టుకుని అతని వద్ద నుండి నగదును బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామం చింతల కృష్ణ కుమారుడు చింతల గోపాలరావుగా గుర్తించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ తో పాటు కానిస్టేబుల్ సంతోషం జాలయ్య గోపాలు ఎసిబి ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీ తిరుపతమ్మ గోశాలలోని గోవులకు 10 వేలు వరిగడ్డి వితరణ..




పెనుగంచిప్రోలు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి గోశాలలోని గోవులకు మంగళవారం వరిగడ్డి వితరణ చేశారు. పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన రైతు వెల్ది ప్రభాకర్ 100.వంద వరిగడ్డి కట్టలు సుమారు 10,000/వేల రూపాయల విలువగల వరిగడ్డిని శ్రీ అమ్మవారి గోవులకు దానంగా సమర్పించినారు . దాతకు ఆలయ డిప్యూటి కమిషనర్. భూపతి రాజు సత్య నాగ కిశోర్ కుమార్. చైర్మన్ జంగాల. శ్రీనివాసరరావు.అభినందనలు తెలిపినారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించడం సామాజిక బాధ్యత - ఎస్.జాకబ్ రాజు




**విజయవాడ/జి.కొండూరు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించడం సామాజిక బాధ్యతగా భావించాలని మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్.జాకబ్ రాజు అన్నారు.నవ జీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ హనుమాన్ పేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ఆశా మరియు ఆరోగ్యకార్యకర్తలకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం పై మంగళవారం వర్కు షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జాకబ్ రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, అంతే కాక మనం నిత్య జీవి తంలో చాలా మంది విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారని తెలిపారు.సరైన అవగా హనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చన్నారు.మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల జీవితాన్ని నిలువెల్లా నాశనం చేస్తోందన్నారు.సరదాగా అలవాటు చేసుకొని చివరకు మత్తు పదార్థాలు లేకుండా ఉండలేని పరిస్థితికి వస్తున్నా రని అన్నారు.మత్తు మైకంలో చదువుకు దూరమవుతూ విలువైన జీవితాన్ని నిర్వీర్యం చేసుకుంటున్నారని,ఎవరైనా మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని ముందుగా గుర్తించి,సరైన అవగాహనా, కౌన్సిలింగ్ మరియు డి అడిక్షన్ సెంటర్ల కు పంపించాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక భాద్యత గా తీసుకుంటే మాదకద్రవ్యాల వినియో గాన్ని నివారించవచ్చని తెలిపారు. మరో వైపు సోషల్ మీడియా దుర్వినియోగం జరుగుతుందని, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లకు బానిసలుగా మారిన యువత ఎక్కువ శాతం ఉన్నారని,సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ ఉపయోగించాలనే అతి నియంత్రిత కోరికతో ఎక్కువ సమయం కేటాయించడం ద్వారా ఇతర ముఖ్యమైన జీవన మనుగడను దెబ్బ తీస్తుందని అన్నారు.ఇది భావోద్వేగ స్థితులలో ప్రతికూలమైన మార్పుకు దారి తీస్తుందని, మెదడుపై తీవ్ర ప్రభావం వల్ల శారీరకంగా మరియు మానసికంగానూ ప్రభావం చూపిస్తుంద ని వాటికీ చికిత్స సహాయం రెండు అవసరం అవుతుందన్నారు.ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను మరియు యువత ను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని వెల్లడించారు.ఈ చికిత్స అందించేందుకు 'నవ జీవన్ బాల భవన్ సంస్థ వారు ఇలాంటి సమస్యల తో ఉన్నవిద్యార్థులకు మరియు యువతకు పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాసకేంద్రం అలాగే నూజివీడు మండలం పొలసానపల్లి లో ఏర్పాటు చేసిన " బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చు అని, మరిన్ని వివ రాల కోసం 9490492020 ఫోన్ నంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అనంతరం భవానీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ ఎస్.రమేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మెదడుపై తీవ్ర ప్రభావం చూపడం వల్ల శారీరకంగానూ, మానసికంగానూ ఇబ్బంది పడతారని తెలిపారు. సోషల్ మీడియా మరియు మాదకద్రవ్య వ్యసనాన్ని అధిగమించడా నికి డాక్టర్లు, కుటుంబ సభ్యులు, స్నేహితులు,సహాయక బృందాలు లేదా వ్యవస్థీకృత చికిత్స సహాయం అవసరం అవుతుందని తెలిపారు.మత్తు పదార్థా లు మరియు సోషల్ మీడియా దుర్వినియోగం పై ఆశా మరియు ఆరోగ్యకార్యకర్తలకు నవజీవన్ బాల భవన్ వారు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని, వారి సేవలను ఉపయోగిం చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవానీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సూపర్ వైజర్ బి. సామ్రాజ్యం, ఆశా మరియు ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 7న విద్యా వ్యవస్థకే అతిపెద్ద పండగ

● రాష్ట్ర వ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం ● విద్యార్థుల వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచి ● కార్యక్రమం విజయవంతానికి పూర్తిస్థాయిలో సన్నద్ధంకండి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7న పాఠశాల విద్యావ్యవస్థకే అతిపెద్ద పండగగా రాష్ట్ర వ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని (మెగా పీటీఎం) నిర్వహించనుందని.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాఠశాల విద్యాశాఖ అధికారులు, సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (ఎంపీటీఎస్) సన్నద్ధతపై ఎంఈవోలతో పాటు వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం పాఠశాలల పటిష్టతకు, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తదితర వివరాలను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. ఇంతటి ప్రాధాన్యమున్న కార్యక్రమానికి పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని, సమన్వయ శాఖల అధికారులకు నిర్దేశించిన బాధ్యతలను తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. పారిశుద్ధ్యం, ఆవరణ సుందరీకరణ, సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరా, హోలిస్టిక్ ప్రొగ్రెస్ రిపోర్టుల పంపిణీ, ఆరోగ్య బుక్‌లెట్ల పంపిణీ, అతిథులకు, తల్లిదండ్రులకు ఆహ్వానం తదితరాలకు చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకొని రావద్దని విజ్ఞప్తి చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు ఆహ్వానం పలకడం దగ్గరి నుంచి కామన్ లంచ్ వరకు ప్రతి కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో ఏపీ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం రూపొందించిన పదో తరగతి పీఎస్ ప్రశ్నల నిధిని ఆవిష్కరించారు. సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించండి - ఎస్ ఐ. అర్జున్



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోన్ని ముళ్లపాడు అడ్డరోడ్డు హైవే రహదారిపై మంగళవారం స్పెషల్ డ్రవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు ఎస్ ఐ. అర్జున్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒకరు ఇంటినుండి బయలు దేరే తప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టు కొన్ని వాహనాని నడపాలని సూ చిం చారు. రోడ్డు ప్రధాలు ఎక్కువ గా జరుగుతున్నాయి. హెల్మెట్ పెట్టు కుంటే ప్రమాదాలు తగ్గే పరిస్థితి ఉందని.అందువల్ల మా జిల్లా పోలీస్. క మిషనర్ ఆదేశాలమేర. మా ఏసీపీ. తిలక్. సి ఐ. వెంకటేశ్వరరావు ఆదేశాలమేర ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి చిన్న గిఫ్ట్ లు ఇచ్చామని వారిని హెల్మెట్ పెట్టుకో డానికి పోస్తాహించ డానికి ఈ గిఫ్టు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు, పెన్షన్లు కోరుతూ దరఖాస్తులు



**ఆగిరిపల్లి, డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** సారధి-మన వారధి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇళ్ల స్థలాలు, పెన్షన్ల, రేషన్ కార్డులు, భూ సమస్యలు ,రెవిన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ 301 దరఖాస్తు వచ్చినట్లు ఎండిఓ బి భార్గవి, తాసిల్దార్ పి ఎన్ వి ప్రసాదులు తెలిపారు. స్థానిక పొన్నం కన్వెన్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు పలు సమస్యల పరిష్కారంపై మండలంలోని పలు గ్రామాల నుండి దరఖాస్తు అందాయన్నారు. బుధవారం కూడా ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తామని తెలిపారు. ప్రజల నుండి అందిన అర్జీలను పరిశీలించి, త్వరలోనే సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాము కాటు గురైన బాలుడు గిద్దలూరు ప్రభుత్వ వైద్యాశాలలో మృతి



**గిద్దలూరు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బురుజు పల్లి గ్రామంలో రాత్రి సుమారు రెండు గంటల సమయంలో పాముకాటుకు గురయ్యాడు. ఇల్లు రేకుల షెడ్డు కావడంతో పై రేకుల్లో నుంచి మంచం పై నిద్రిస్తున్న బాలుడిపై పడి కాటు వేసిందని తెలిపిన తల్లి. అదే సమయంలో బాలుడిని హుటాహుటిన గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాత్రి సుమారు మూడు గంటలకు ప్రభుత్వ వైద్యశాలలో బాలుడు మృతి చెందారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమయానికి వైద్యులు లేక మృతి చెందాడ లేక పాముకాటుకు సరైనా వైద్యం లేక మృతి చెందాడ పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పలువురికి ఆదర్శంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ సేవలు..

● లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరిరావు ● ముంపు బాధితులకు 50కిట్లు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ..



**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** సమాజంలో ప్రకృతి విపత్తుల సంభవించిన అన్నీ సమయాల్లోనూ లయన్స్ క్లబ్ అన్నీ వేళల వారిని ఆదుకోవడానికి ముందుగా నిలుస్తుందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరిరావు పేర్కొన్నారు. ఇటీవల లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ కార్యక్రమాల సమీక్షకు ఆయన విచ్చేశారు.. ఈ సందర్భంగా లయన్స్ మల్టీ హాస్పిటల్ లో కొన్ని సేవా కార్యక్రమములు నిర్వహించారు. అలాగే ఈ సందర్భముగా ఇటీవల వరద ముంపుకు గురయ్యిన నందివాడ మండలం లోని పలు గ్రామాలకు చెందిన 50 మంది నిరాశ్రయులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు తదుపరి వంట సామగ్రి తో కూడిన కిట్లను గవర్నర్ గద్దె శేషగిరిరావు గారి చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్‌లో భాగంగా 50 మొక్కలను రీజినల్ చైర్మన్ ఉప్రదష్ట రాంబాబు గారు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉప్పలపాటి సతీష్ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన క్లబ్ సభ్యులుకు, దాతలకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో క్లబ్ సెక్రటరీ జి వేణు, కోశాధికారి పి సుబ్రహ్మణ్యం, జడ్‌సి వి కృష్ణ కిశోర్ మిగిలిన సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ సంఘమిత్ర, లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




జుజ్జూరు గ్రామంలోని ఎం పీ పీ ఎస్ స్కూల్ ఆవరణలో స్కూల్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాపా రాంబాబు, పసుపులేటి కుమార్, కణితి సుబ్బారావు, తమ్మిసెట్టి లక్ష్మీనారాయణ మరియు స్కూలు ప్రధానోపాధ్యాయులు అధికారులు.
**-వీరులపాడు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :**

# జుజ్జూర్ లో ఆర్. డి. ఓ.పర్యటన



**వీరులపాడు,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** వీరులపాడు మండలం, జుజ్జురు గ్రామంలో ధాన్యం అరపెట్టిన రైతులతో నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ మాట్లాడారు. వర్షాలకు ధాన్యం తడవకుండా చూసుకోవాలని తెలియజేశారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, వీరుల్లపాడు మండలం,వి. ఏ.ఏ.లు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ కళాశాల విద్యార్థు ల ప్రతిభ



**మైలవరం,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** వెస్ట్ గోదావరి జిల్లా S.CH.B.R.M హై స్కూల్ భీమవరంలో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1 తారీకు వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళలు,పురుషులు ఆటియా- పాటియా స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లో మైలవరం లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీర్ కళాశాల విద్యార్థులు కృష్ణ డిస్ట్రిక్ట్ తరుపున పాల్గొని తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ పోటీలలో ఎస్.హనుమ నాయక్ (సివిల్ థర్డ్ ఇయర్), పి.భార్గవ్ తేజ (మెకానికల్ థర్డ్ ఇయర్) ,ఎస్.వెంకట్ నరేంద్ర రెడ్డి (ఎలక్ట్రానిక్స్ థర్డ్ ఇయర్ ),సిహెచ్. రవి తేజ (ఫస్ట్ ఇయర్ సి .స్.ఈ)పాల్గొన్నా రు.వీరిని కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు,వైస్ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి అభినందించారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం..




**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ కార్యాలయం, నందివాడ నందు ఘనంగా దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి పెయ్యల ఆదాము, సర్పంచ్ రత్నకుమారి, ఎమ్మీఓ బొడ్డు శ్రీనివాసు లు పాల్గొన్నారు. ఫిజియోథెరఫిస్టు డా॥ కామరాజు ప్రత్యేక సామర్థ్యాలున్న పిల్లల గురించి అవగాహన కల్పించారు. అలానే ఎమ్మీఓ శ్రీనివాసు ప్రత్యేక సామర్థ్యాలున్న పిల్లల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను వివరిస్తూ, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి ఎంపిపి, సర్పంచ్ ల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌పిఎస్ రమణమ్మ, శిరీష, స్పెషల్ ఎడ్యుకేటర్ అనిత, సిఆర్‌ఎంటి లు మరియు మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శిరీష రిహాబ్లేటేషన్ సెంటర్ నందు.. :** మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా చౌదరిపేట లోని శిరీష రిహాబ్లేటేషన్ సెంటర్ నందు చిన్నారి మానసిక దివ్యాంగుల కేంద్రం వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ వచ్చిన వారికి బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ గారు, గుడివాడ ట్రాఫిక్ (ఏ.ఎస్.ఐ) వి. భాగ్యవతి గారు పాల్గొని చిన్నారి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శిరీష రిహాబ్లేటేషన్ సంబంధించిన టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులచే రావి, యలవర్తి లకు ఘనసత్కారం..




**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, స్టేడియం కమీటి ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి యలవర్తి శ్రీనివాస రావు మరియు కిలారాపు రంగప్రసాద్ లను ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం దుశాల్వ పూల దండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్టి రామచంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కె.సాంబశివరావు, జిల్లా నాయకులు నిమ్మగడ్డ శివశంకర్, కె.వి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు అర్జా ప్రసాద్, కార్యదర్శి లింగమనేని జగదీష్, అర్జా వెంకటేశ్వరావు, పివివి భానుశంకరరావు, విద్యాలయ భాస్కర్, సజ్జ అనిల్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు మదక ప్రసాద్, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 3నెలల నుండి ఖాళీ కడుపులతో విధులు నిర్వహిస్తున్నాం -ఏరియా ఆసుపత్రి సఫాయి కార్మికులు

● తక్షణమే కార్మికులకు జీతాలు చెల్లించాలి -ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి




**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** ఖాళీ కడుపులతో రోగులకు సేవలు చేస్తున్న సఫాయి కాంట్రాక్టర్ గత 3 నెలల నుండి జీతాలు చెల్లించకుండా తమతో పనులు చేస్తున్నదని ప్రభుత్వ ఏరియి అసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యానియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు అవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా అసుపత్రి వద్ద ఏఐటియుసి అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యానియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు 3నెల జీతాలు చెల్లించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణ లు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వం అసుపత్రుల కార్మికుల కాంట్రాక్టును చేస్తున్న కాంట్రాక్టర్ 3నెల నుండి జీతాలు చెల్లించకుండ ఇబ్బందులకు గురి చేస్తునదన్నారు. 16వేలు జీతం ఇస్తామని చెప్పి పిఎఫ్‌లు కడుతున్నట్లు మోసం చేసి రూ 8వేలు మాత్రమే చెల్లిస్తునదన్నారు. పిఎఫ్‌లు కూడ 3సం॥ల నుండి చెల్లిస్తున్నట్లు నమ్మ బలికి కట్టకుండ మోసం చేస్తునట్లు తెలిపారు. తక్షణమే బాకాయి ఉన్న 3నెల జీతాలు ఇవ్వాలని, పిఎఫ్‌లను కట్టి రూ. 18వేలు జీతాలు చెల్లించక పోతే సమ్మె చేయడం జరుగుతుందని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో వడ్డాది రమణమ్మ, కనుమూరి విజలక్ష్మి, వెల్పూల ధనలక్ష్మి, మాతంగి మేరిమ్మ, దొండపాటి పద్మవతి, కోటేశ్వరమ్మ, థెరెజమ్మ, మణిమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి పౌరుషానికి ప్రతీక పల్నాడు.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● సహచర శాసనసభ్యులతో కలిసి పల్నాటి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. ● శ్రీ వీర్ల అంకమ్మ, చెన్నకేశవ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..




**గుడివాడ,డిసెంబర్ 3 (వార్తాప్రభ) :** తెలుగుజాతి పౌరుషానికి ప్రతిక అయిన పల్నాడు చరిత్రను ఎన్నటికీ మరువలేమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పల్నాడు జిల్లా కారంపూడిలో జరుగుతున్న పల్నాటి ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆహ్వానం మేరకు.. సహచర ఎమ్మెల్యేలైన వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, భాష్యం ప్రవీణ్, చీఫ్ విప్ ఆంజనేయులుతో ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం పాల్గొన్నారు. తొలుత భారీ ఊరేగింపుగా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలను పల్నాడు ప్రజలు గజమాలలతో సత్కరించారు. అనంతరం శ్రీ వీర్ల అంకమ్మ, చెన్నకేశవ దేవాలయంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి రాము.. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పల్నాడు యుద్ధంలో ఉపయోగించిన అమరవీరుల ఆయుధాలను ఎమ్మెల్యే రాము ఆసక్తిగా తిలకించారు. అనంతరం శ్రీ చెన్నకేశవ స్వామి వారి పీఠాన్ని ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పల్నాటి పౌరుషానికి ప్రతీక అయినా కోడి పందాలలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము మరియు ఇతర ఎమ్మెల్యేలను మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి.. ఉత్సవాల కమిటీ పెద్దలు తమ సాంప్రదాయం ప్రకారం సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ఉత్సవాల సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.. ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కుల మతాలకు అతీతంగా జరుగుతున్న పల్నాటి ఉత్సవాలు చూస్తుంటే.. పౌరుషానికి ప్రతిరూపమైన పల్నాడు చరిత్ర కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఇంత గొప్ప వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించిన మిత్రుడు ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి రాము ధన్యవాదాలు తెలియజేశారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలను.. ఉత్సవ నిర్వాహక కమిటీ పెద్దలు ఘనంగా సత్కరించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన వృషభరాజాల బల ప్రదర్శనను నాయకులు ఆసక్తిగా తిలకించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188